శ్రీ

పాంచాలీపరిణయము.

ఇది

రాజవాహనవిజయమును రచియించి

"గీ. అల్లసానివాని యల్లికబిగిసొంపు
ముక్కుతిమ్మనార్యు ముద్దుఁబలుకుఁ
బాండురంగసుకవి పద్యంబుహరువును
గాకమానిరాయ నీకెకలదు."

అని ప్రఖ్యాతి గాంచిన

కాకమాని-మూర్తికవిచేత

రచియింపఁబడినది.

రాజమహేంద్రవరము:
శ్రీ వివేకవర్ధనీ ముద్రాక్షరశాలయందు
ముద్రింపఁబడినది.

1894

దీనివెల 6 అణాలు.

నాంపల్లి దేవమునకు యనుపట్టినను నాకు

మహారాజశ్రీ దేవదేవయి ... రెడ్డిగారు

పై శ్రీకృష్ణదేవరాయులయూరా గ్రెడ్డి

నాటి నిలయమునకు ధారాళ్య ర్యముగా

తేది — 30-10-1961.

వెలగం — శ్రీ —

పాంచాలీ పరిణయము.

ప్రథమాశ్వాసము.

శా॥ శ్రీరంగేశుఁడు చంద్రపుష్కరిణికా భృంగీత సంగీత భం
గీరమ్యశ్రుతికాత్మ నాభి భవభూగీతాశ్రయోత్కర్ణుఁ డ
ర్ణోరాశిప్రణిమాన సహ్యగిరి సూనుక్రోడ దృక్కర్ణశ
య్యారంగ స్థకుటోపధానిత భుజుండర్పించు మాకిష్టముల్.

॥ తన కోదండము ద్రుంచెఁగా తనదొనల్ ధట్టించికట్టించెఁగా
తనచేతన్ వరమందు వానిశిరముల్ దండించెఁగా యిమ్మహీ
తనయేశుండన కారణూత్తము గుణస్తోత్రంబు గావింప భ
ర్గుని నిర్మత్సరు భక్తవత్సలుని బేర్కొంజెల్లుఁగా యేరికిన్.

॥ బంగరుబొజ్జ పల్కుబడిపైదలి పచ్చనిమేను తమ్మిపూ
సింగపుఁబీఁట తెల్లగరి చిన్నిపటాణి కడానివన్నె మిం
గొంగుల తండ్రి పాటచెలుకుం దొలుకానుపు చాలుమోము లె
క్కుంగల వేల్పుమూకఁ దనకుంగల యేండ్లొదవించుఁ గావుతన్.

॥ ఒండురదంబు పోవిడిచి యుక్కునఁ జక్కని మొక్కలీఁడనన్
రెండవకొమ్ము తొండమున నేర్పునమాటి మతంగశృంగ వే
దండములన్ గ్రహించి తనదాసుల కీఁబరికించి హాస్తివ
క్త్రుండయి మాయబోయవారకుం గొడుకై తగువేల్పుఁ గొల్చెదన్.

॥ కాయలా యాచన్నదోయి జోడనిపాదములపైచెనా పీణ చెలియనిల్ప
నిరుగరంబుల మొక్కి యెత్తిమీటినమీఁదఁ జేవ్రేయసన్నుతుల్ చేసెననఁగ
వల్లకిపల్కుల్లసిల్ల నిర్భర మొక్కఁడైయున్న జోడెవ్వరన్న జాడ
తాగాత్రలాలనా భోగంబుగావింపఁ దానమానంబుల తేనెగురియ
డాలునకు డాలుచెల్లు గాఁ జాలుకంపి।తమునఁ గంపితమయ్యె విధాతృశిరము
రాగమున రాగమబ్బెఁగా స్రష్టకనఁగ। వీణవాయించు కల్యాణి వాణిఁగొల్తు.

మాసఖులు వ్యాసనాకుజ। భాసశ్రీహర్ష బాణ భారవికాళి
దాస భవభూతిమాఘ మ।హాసంస్కృతకవి కవిత్రయాంధ్రకవుల్.

। ప్రబలమతిన్ నుతింతుఁ బ్రతిభాకృతిభాషిత భారతీశులన్
గబళిత సర్వదర్శనులఁ గావ్యచమత్కృతి కాళిదాసులన్

నిబిడతపోవిలాసులఁ దృణీకృతకాములఁ గాకమాని రా
మ బుధవిధుల్ ప్రబోధసుధి మత్ప్రపితామహులన్ బితామహుల్.

క॥ కుకవి తతి కవితసకలము। సుకరంబని చూచు బుధులు శోధింపవలెన్
ముకురము గన్నప్రభాకరా। మొకమునకురూపము సురూపమును నెన్నకటన్.

వ॥ అని యిష్టదేవతా నమస్కృతియు శిష్టకవి సమస్కృతియు దుష్టకవి నిరాకరణంబు
గావించి పాంచాలీపరిణయ ప్రబంధ నిబంధనంబునకు సముత్కంఠితుండనైయున్న సమయం
బున.

చ॥ తలగడగా నమర్చుకొని దక్షిణపాణిని జానువంటఁగా
నలవడఁజాపుకొన్న పెఱహస్తముచే నితఁడింతనాఁడె నన్
బలువిడిఁ బాడసేర్చెనని పాడములొత్తు రమాత్మమల్ వినన్
దలకడఁబాటమెప్పుచును నారదుఁడెల్పెడు వేల్పుపోల్పుగన్.

మ॥ కలలోనంగరుణించి నన్నుఁబలికెం గన్రేత్తు కోదండహ
స్తలతాకృష్ట ధనుఃప్రకాండ విగళద్ధారాళ సారామృతో
జ్జ్వలమాధుర్య నిదానచూడ్కుడుత నాంచారూ రదాచ్ఛాదవాం
చలవిచ్ఛేదన సాధుసీధు సముదంచద్దంత హాస్యస్ఫురన్.

క॥ పాంచాలీపరిణయకవి। పంచాస్య భవత్ప్రబంధపద సంబంధ
ప్రాంచనము సుహృత్కవి రాట్కాంచనము సహృద్ద్విరేఫకాంచనమహిమన్

గీ॥ అల్లసానివాని యల్లికబిగిసొంపు। ముక్కుతిమ్మనార్యు ముద్దుఁబలుకుఁ
బాండురంగసుకవి పద్యంబుహొంపును। గాకమాని రాయ నీకెకలను.

క॥ అంచితమతి కృతిపీఠాన। రించినకృతి ద్రౌపదీపరిణయము మాక
ర్ణించుము తెనుంగుఁగవిత పిరించివిభువిఁ గాకమాని శ్రీమూర్తికవీ.

కా॥ అనినన్ మేల్కాంచి విరించన జనకఘనాత్త కనక సంపాతవిలో
చన శంపాసంపాత। స్వానుకంపా కంపితాత్మ సంతాపుఁడనై.

ఉ॥ దొంగిలి యర్ధరాత్రమున దొంగరడిప్పాడియూళువారకై
బంగరుగిన్నెఁదెచ్చిన కృపానిధి యంత్యజు దాసరిన్ స్వకీ
యాంగముఁజేర్చు రంగపతి యంగజుతండ్రి మదీయకావ్య సా
రంగ విలోచనామణికిఁ బ్రాణవిభుండఁట భాగ్యమెట్టిదో.

క॥ అర్కకులభాతి నవరస। గర్భిత సందర్భలహరిఁ గరఁగని భూభృ
న్నిర్భాగ్యుల కేత్తురె వైదర్భి నిర్భీకపుంక దర్పితకవితల్.

వ॥ అని యుద్యోగింప యద్దేవతాపురందరునకుఁ గాపుకంబై ధరాపురంధ్రికి నూ

ప్రథమాశ్వాసము.

[illegible] జై[illegible]గోపురమై యపరిమిత ఘనపురంబైన శ్రీరంగ
క్షేత్రమెంచెను.

[illegible] దేవప్రాజ్యాగృహం బుభయ సహ్యాద్భవా [illegible]
[illegible] మునివాహ [illegible]
[illegible] చంద్రప్రపుష్కరిణి [illegible]
[illegible] ఘూర్ధవ [illegible] కాశీవసత్య భాగ్యస్థ [illegible]
[illegible] శంఖకలకంఠ [illegible]
మొత్తపువిడాయముంగిటి మొదటివేల్పు। గొంగదార ప్రాంతకటంబుకు శ్రీరంగ మురరు.

లయగ్రాహి.

అంగము త్రివేదికి మృదంగము కళానటికి సింగము మహాద్రికి [illegible]
శృంగము శుభాద్రికిం దరంగము యశోబ్ధికిం బతంగము ప్రకటిల్లి [illegible]
[illegible] సుఖోత్తుంగ శిక్షకి భృంగము వనావనికి భంగము రిపుద్విపతురంగముల కెల్ల [illegible]
రంగము విభూతికి మతంగము గజాళికి శతాంగము మురారికి సురంగము దలంపన్.

ఉ॥ సింగంబారల్ కవేరజ ముసింగిసిరంగసేవ చేసి యా
పొంగలిముద్ద మింగి విధుప్రపూరిణీజలమాని మానితో
త్తుంగ తరూత్తమోపవని యూటి సిరంగములోన నున్నవాం
డుంగను నాయుటంకు టకటా కుపురంబులు కాపురంబులన్.

క॥ ఆరంగమునకు నధిపతి। సారంగము రంగశాయి సారంగమది
శ్రీరంగ[illegible]। దోరంగద రుణరుణ కృతుల సిములా[illegible].

సీ॥ శేషాచలాధీశ భీషణనిశ్వాస మాతరిశ్వగ్లాని మాన్పకొనంగ
నాహోబలాహార్య కాహలాకర స్తంభ సంభవోద్గత శిఖా[illegible]
సింహాద్రి దైతేయ సంహారసమయోద్ధ దృష్టిదంష్ట్రా[illegible] స్పష్టి [illegible]
మా శ్రీశైలాద్రి ప్రశస్త [illegible] జాతాపఘన ఘనస్వన[illegible]
నుభయసహ్యాద్భవా మధ్యమోర్వి చేరి। గాఢపుంబలిది[illegible]
పవ్వళించిన శ్రీరంగభర్తకర్త। చల్లగాంజూడం జెల్లదె యెల్లజనుల.

సీ॥ అప్పుడిద్దరవాని యటులు చేసిన దాకం బొమ్మలాటలుగన్న భోగి[illegible]
మధుమాసగమన తామ్యన్మానసుని సూడ్కి వాసిగా [illegible]
స్వసమాసుహృద్విసాశ[illegible] విధమునం [illegible]
బహుకాలకృతశిరో భృంగసంగతుభంగి బహు[illegible]

నుభయసహ్యాద్భవామధ్యమొదవెవంచు। నికరమోదామోదజాతనెనకృము।
పూర్ణకరుణామృతము చల్లు భోగభోగ। భాగశాయి తు శ్రీరంగనాయకుండు.

శా॥ కటిచక్రంబు గళంబుకంబువు ధనుఃకాండంబు భ్రూవల్లికా
ఘటితరోమాళితలంబు ఖడ్గము భుజాద్వంద్వంబు దండంబు నె
న్నుటికిన్ బ్రోవఁగ నందబృందముల నేర్పాటొప్పఁగాఁ జేయు మం
గటి రంగన్నిధి రంగభర్త నితరుల్ కీర్తింపఁగా నేర్తురే.

ఉ॥ ఎన్నఁడు సహ్యభూభవన మించుక గాంచుట తావమాడు ట
కెన్నఁడు సప్తసాలగమనేప్సితమెన్నఁడు గారుడధ్వజ
ప్రోన్నతిఁ జూచి యడ్డపడఁ బోవుట యెన్నఁడు పన్నగేంద్ర శా
యి న్నినువేఁడుటెన్నఁడొకో యిందిరమందిరు రంగమందిరున్.

ఉ॥ ఉండిన శేషశైలమున నుండుట చక్కన కాకయున్న వే
దండ నగప్రకాండపతి దండనయుండుట లెస్స యట్లుగా
కుండినఁ గుండలీంద్ర శయనాపరిశాయి నినున్ భజించి నీ
యండన యుండుటల్ సుఖములం బ్రభు రమావిభు రంగవల్లభున్.

సీ॥ రావణకుంభకర్ణ ద్విపేంద్రములకు సింగంపువేయి మారంగశాయి
లెంకలపంకాంధ మింకింపఁదగు పొంకపుం గన్నుదోయి మారంగశాయి
కన్నబిడ్డల తేవఁ గాందిశీకులఁ బ్రోవ బంగారుతాయి మారంగశాయి
పడపడిపిల్ల గీర్లడియ నికిడ నాథునింగూడు రేయి మారంగశాయి
నింగితజ్ఞులహాయి మారంగశాయి। మంగయబలూఁతచేయి మారంగశాయి
యంగదభృతానుయాయి మారంగశాయి। భృంగసంకాశకాయి మారంగశాయి.

సీ॥ పాఁపపూపాన్పుపైఁ బవళింతగన్నవాఁ డడియని ప్రోల్మొగంబైనవాఁడు
తలగడసొంపుగా వలచేయిడినవాఁడు తొడఁజాచు నెడమకేల్కడిమివాఁడు
పుడమిలచ్చియునొత్తు నడుగుఁదమ్ములవాఁడు పడమటితలయంపిఁ బరగువాఁడు
వేజేతపసిపాట చెవిసోఁకవినువాఁడు తాతపొక్కిటిచక్కిఁ దనరువాఁడు
మేటిగుడికోట లేడింటమెలఁగువాఁడు। గాడ్పుకడలికవాఁకయగడ్తవాఁడు
తొంటికబ్బంపు మొదటిపల్కింటివాఁడు। కలఁకగడకొత్తు మాపాలఁగల్గినాఁడు

క॥ ఏతాదృగ్ధృతికంబుధి। జాతాదృక్పంకజాత శాతద్యుతికిన్
వాతాహతజాతాంబు। వ్రాతస్రోతస్వినీ నివాసస్థితికిన్.

క॥ పంకజగేహాగృహికిన్। కుంకుమ సంకుమదపంక ఘుమఘుమిత హిమాం
శాంకసుపరిమళిత విమానాంక బహిర్మహిత మంటపాంగణమహికిన్.

శ్రీవత్సవ్రీవన్యసనా। భ్యసనామిత కేసలరసన పర్యంకునకున్
వసనాధ్వాసన త్యసనా। ధ్యసనకృత స్త్రైర్యసూర్య వర్యంకునకున్.
సంసారసంసారసు। హ సారవ మేఘునకు ఘృణామోఘునకున్
ప్రాసురహింసా భర।శంసాభరణునకు భక్తజన శరణునకున్.
కాస్తుభమణి ఘృణిఘుసృణ పాయస్తోమిక్రృత భుజాంతరాంత ద్యుతికిన్
విస్ఫుల తులశీభృతికిన్। గస్తూరీరంగ పతికిఁ గమనాకృతికిన్.
అర్పితంబుగా నాయొనర్పంబూనిన పాంచాలీపరిణయంబునకుఁ గథాక్రమం
బెట్టిదనిన.
ఆయాజ్ఞ సేనశవయా। జాయాత శ్యోణకథలు జనమేజయ భూ
నాయకుఁ డడిగిన వైశంపాయనుఁ డిట్లనియె సరసభాషా ప్రౌఢిన్.
పాంచాలదేశమున రాణించుం గాంపిల్యపురము నిజసౌధశిఖా
కాంచనఘట ఘట్టనగళి। తాంచితరవి నేమి నిశ్చయదవ ప్రచండై.
పాంచాలరాజధాని। పంచజనుల్ ధీప్రపంచ పంచషుగురూ
దంచితమంచిక లాహవ। పంచముఖుల్ భూతివిభవ పంచాస్యులహో.
అచటిప్రాజ్ఞుల కమర్త్యాచార్యుఁ డజ్ఞాతగణితి పత్రికవ్రాసి చెప్ప తెలియు
అచటి రాజనివాస మస్త్రోసరాభ్యాస భాగ్యంబునకుఁగాచు భార్గవుండు
అచటి కోమటుల యశోధ్యత్యుఁ డవసరంబై యప్పపదియైనుల పుగఁబంపు
అచటిరెడ్డికొమాళ్ళనల హాలాయుధపాణి నాఁగునకడుగు ధాన్యంబుగొంత
అచటి యొకపాటిదొర మదహస్తులకును। నెత్తుగున్నలు దిక్కుంభములమత్తకరులు
అచటివేరాచలాయంపు టలఁతి తేజి। కింత రెండవతరబడి యుచ్చైశ్రవాయము.
కొండలుప్రక్కలించుకొని కుండలవంచిన జాడ జాఱఁగా
నుండుమదప్రకాండము పయోనిధి దాఁటి విరోధిఁదత్పయః
కాండము తొండముంగొని తగన్నెగఁజిమ్ముచు బైటపైచు వే
దండములుండుఁ గొంతలవిధంబున నెప్పుడు నప్పురంబునన్.
కటకక్షోణి తురంగసంఘములకున్ గంజాప్రతేజీల కు
త్కటవాదం బొదవంగ మీకునడ మీకా నిబ్బరంపంగ మె
న్నటికిన్ వేరని పోరుదీర్ప నడ్డుమందాముండి యుచ్చైశ్వముల్
నటనల్ సేరిచెఁగానిచోఁ గను మెటుల్ ధారాధరత్వోన్నతుల్.
చూడంజూడ నొయారముల్ గులుకు రాజుల్ రాజమార్గంబులం
గూడంగూడ విరాళిఁదేల్చిన లతాంగుల్ తల్లతాంగుల్ కడుం

బాడఁబాడ మనంబులొందఁదగిన సమ్యగ్గాయనగ్రామణుల్
వాడన్వాడ గణింపనొప్పుదురు తేవల్ గుప్పు నాపోవులన్.

శా॥ కాంపిల్యప్రమదామణుల్ మణిశలాకా రూపరేఖాకళల్
శంపావల్లి మతల్లి కాంతను శిరీషల్ పూర్ణిమాసక్త న
క్తంపాకంప పరంపరాద వదనల్ తారుణ్య నైపుణ్య సూ
ర్యంపశ్యద్ధ్రుతమధ్యకార్శ్య లఖిలశ్యామాభిరామాకృతుల్.

క॥ అమ్మేటికోట పట్టుం। గొమ్మయగుం బౌరవునకుఁ గొమ్మలపై డేఁ
గొమ్మలఁ జేజేబ్రమాఁకుల। కొమ్మలకొనసున్న విరులకోఁతలె గుఱుతుల్.

క॥ అప్రోలుచెప్పనొప్పగు। నప్రోలూఖలఖలారి వరధాన్యహతి
క్షిప్రకర ముసలవిసరాబ్జ ప్రద్యోతన కులాధిపప్రకరంబై.

చ॥ ద్రుపదుఁడురాజు తత్పురికిఁ దుంవిలధృత్య ధరీకృతామర
ద్రుపదుఁడు సప్రమత్మద విరోధిశిరోధి మణీఘృణిస్ఫుర
ద్విపదుఁడు చక్రవాళ పరివేష్టిత భూభువనార్థి సైంధవ
ద్విపదుఁడు శాశ్వతాత్మ శమఖద్విపదుండు నృపాలమాత్రుఁడే.

క॥ ద్రోణాచార్యుల సమర। క్షోణిని నిర్జించునట్టి సుతు వాసవభూ
పాణిగ్రహణార్హం గ। ళ్యాణిఁ దనూజాతఁ గాంతునని యతఁడంతన్.

శా॥ గంగాతీరము చేరి యాద్రుపదభూకాంతుండు కాంతారవా
సుం గళ్యాణ గుణాఘృణాంబునిధి యాజుం గోరి యాచార్య వ
ర్యుం గావించి సమస్త సంయములు పేర్కొంటఁ బుత్రకామేష్టి చే
యం గా సాంగసమాహుతి గ్రహించె మానాహోమకుండంబునన్.

శా॥ జ్వాలాభీల విశాలదేహుఁడు మహాచాపాసి భాస్వత్కిరీ
టాలంకారుఁడు వర్మధారుఁడు శతాంగారూఢుఁడై పుత్రుఁడ
క్కీలిం బోలి జనించె వెంటనె మృగాక్షీరత్న మత్యుల్లస
ద్బాలేందూపమఫాల బాలవికసత్పద్మాస్య జన్మింపఁగన్.

క॥ ఇంచినవేడుక నపుడు ద। యించిన సుతకృష్ణ సుతుఁడు ధృష్టద్యుమ్నుం
డంచు నశరీరవాణి వి। రించి సమల్ మెచ్చ నుచ్చరించె నిజేచ్ఛన్.

గీ॥ యజ్ఞహుతవహ్ని నిర్గమించు యాజ్ఞసేని। సంజకడమబ్బు నడుచక్కిఁ జంద్రరే
చిగురుక్రొమ్మావిచేరిన చిన్నిచిలుక। నిచ్చలపుఁగెంపుతాళిలోఁ బచ్చపోతె.

క॥ ఆక్షితిపతియాజునకున్। దక్షిణధేనువుల నెమదయ చేసి ప్రజన్
రక్షించి సుతులనిద్దఱ। వీక్షించి ప్రమోదలహరి విహరించె రహిన్.

ప్రథమాశ్వాసము.

మా॥ ఖ్యాతముగా మఖాగ్నిముఖ సంపూర్ణోదయా కోకిలా
దేవి గర్భ సుధార్ణవామృత సముద్రీ నిద్ర వాత్సల్యంచు పే
రాశైన్యమాల సౌధవీధి జోలల్పాడి యాడింతు రా
లావణ్యంబు ఘలల్ వధూమణులు తొట్లింబెట్టి రాజాత్మజన్.

॥ కోకిలాదేవి తయపించు కుచములించు। కోకిలాదేవి మధుమత్తకోకిలాను
లాప ప్రపద వధూటీలలామ యొక్క। నాటం జెంచుకమాయుండు బాలుండు.

॥ యాయుం జదువన్ గేయము। జేయతంజేయంగ సాము చేయన్ ఖడ్గ
ప్రేయన్ హయమెక్క నుపా। ధ్యాయులకడ బాల్యమున నె ద్రౌపదికెక్కన్.

॥ ప్రియుంగ తోరమార్గణము బివ్వలికవ్వలి కద్రుద్రూయుంగా
ద్రైయు ధరాస్థలిన్ సబిళి పెంటనె గాంగ ఝురంబు లేనంగాం
జేయును నుగ్గుమూంచములు చెట్టును జట్టును గొట్టి బిట్టుగా
నాయనలాయన ప్రభువుం డాయన యౌవనగర్వసంపదన్.

॥ చప్పన్న చెలువ కాంగన। ముచ్చిళ్ళును నాల్గుకంబములయాటలు మే
లుచ్చులును గచ్చకాయలు। నచ్చన గండ్లాను సరివయస్యాతోడన్.

॥ నూంగుంబేంట్లన ముంగురుల్ ముడికిం గూడక। రేంగుంబండ్లన బొమ్మల రేకులు
లేంగుచములాం బోడిమితోం గుమారి। గోంగుంగా మపుష్పంబునం గొలుచుండెం.

॥ చొక్కపుం గట్టుగట్టి పిరిచుట్టుగం బుట్టముం జుట్టి చూపితా
గ్రక్కున్ దెట్టువై చుం బ్రజగన్గాన ముంగిటికేంగి దాదిబా
ఓక్కటికం గొంయ నాత్మపతి యౌర్జుయుం డౌననం బోయి శీర్షముం
జక్కగవాంచు నిందుముఖి శైశవయౌవన సంధిసంధిన్.

॥ చొక్కపు మల్లెమొగ్గలయి చూపలుకన్ బదరీఫలంబులై
చక్కని పోకలై విరులచెండ్లయి నిద్దపు నిమ్మపండులై
చక్కని బొంగరమ్ములయి జక్కవలై యపరంజిబిందెలై
మక్కువలుంచు పిక్కటిలె ముద్దియకుం జనుగబ్బి గుబ్బలుల్.

॥ జిగిలో జిగి మొగమునకున్। బిగిలో బిగి చన్నుంగవకుం జేవలికాళులోం
దగుపేదఅకము నడుమున। కిగురుంబోడికి వయోమహిమ సహింతొక్కన్.

ద॥ కన్నులు విప్పలై నగుమొగంబునకుం దగువన్నె దెచ్చె నున్
జన్నులు గొప్పలై యురము చక్కికి వన్నియ దెచ్చెం జన్నెరుల్
వన్నియ దెచ్చె సోగలయి వాటపు వెన్నునకుం గటీతటం
బున్నతిగాంచి కౌనున కహో యన వన్నియ దెచ్చె నివ్వటిన్.

సీ॥ కచపాళిరుచికేళి గప్పగప్పినయప్పుడె పికిలిపిల్ల వట్టించుకొనిరొ
జఘనభారము కొంతజనియించినప్పుడె రథమునకలఘు చక్రంబమర్చె
మందయానప్రౌఢి సందుగొన్నప్పుడె యంచతేజీఁగట్టె నరదమునకు
గొప్పలు గుబ్బలైనప్పుడె జైత్రయాత్రకుఁ బూర్ణఘటు లెదుర్పడియెననిమె
నింతిబామతీరుగనిన విల్లెక్కువెట్టెఁ। బూపుక్రొవ్వాఁడిచేతఁ దూఁపుదాడిగ
బంచబాణున కెటువంటిబలిమి యెంత। జయముగలిగించెఁ బాంచాలి జవ్వనంబు

ఉ॥ సింగము లెన్నిపుణ్యములు చేసెనొ యేమితపంబు గాంచెనో
భృంగములుం గురంగములు నేసుకృతంబొనరించెనో నదీ
భంగములున్ భుజంగములు బాపురె ద్రౌపదియంగముల్ బలెన్
సంగతిగన్న వంకఁగద చాలఁ బ్రసిద్ధములయ్యె నిద్ధరన్.

శా॥ కాంపిల్యంబున కెంతకీర్తిగలిగెన్ గాండీవికెంతశ్చ సై
లింపప్రస్తుత బాహుతేజమల కీలిజ్వాల కెంతయ్యె ని
ష్కంపప్రాభవ మెంతవార్తఁదగెఁ బాంచాలోర్వి కెంతర్హతన్
సంపాదించెను యజ్ఞసేనుఁడిలఁ బాంచాలీ విలాసంబులన్.

క॥ ఈరీతి వయసువచ్చిన। నారీతిలకంబు శుభమునకుఁ గొంతేయుల్
రారే వత్తురు దామసి। రారే రాయఁడు స్వయంవరము చాటించెన్.

ఉ॥ చాటినవార్త దిక్కులఁ బొసంగ వినంబడినం గళింగ క
ర్ణాటకలాట భోట కరహాట వరాట వసుంధరాది రా
డ్యాటము హాటకప్రకట శాటికిరీట వినూత్నరత్నముల్
పాటిలఁదాల్చి రాఁదొడఁగెఁ బాటలగంధి వరించు నీటులన్.

సీ॥ కటకంబుచేరి కీకటభర్తపని చెక్కడపుఁ జొక్కటపు మకుటంబుదాల్చె
మకుటంబుగాదని మగధనాథుఁడు ధగద్ధగలీను కుళ్ళాయి తగధరించెఁ
గుళ్ళాయిగాదని కొనచుంగుపిడుపుతో ధహాళాధిపతిచుట్టెఁ దగడిపాగ
పాగగాదనుచు లంపాకపాలుఁడు గట్టెఁ జెంగావి సరిగంచు జిగిరుమాలు
మజిరుమాలువుగాదని మత్స్యనేత। చెంపసిగఁ గెంపుతాయెతు చేరుఁజేర్చె
గొరసిగమానినెరి సేసకొప్పుఁబెట్టి। మొగిలిరేకులు ముడిచెఁ గాంభోజవిభుఁడు.

సీ॥ భోటభూభుజుఁగాంచి లాటభర్త లలాటపట్టిఁ గప్రపుఁజుక్క బొట్టుపెట్టెఁ
జుక్కబొట్టుండంబు చూచికాదనిత్రోచి రేఖమీఱ విభూతిరేఖదీర్చె
భూతియేతిరంచుఁ బోనిచ్చి పన్నీట నామంబుపదనిచ్చి నాభిఁదీర్చె
నాభినామముపుచ్చి శోభిల్లుమృగనాభి కలికపోలిక తిలకంబుదిద్దె
నీటుమీటాయెఁ బాంచాలినినువరించు।నంచు దాకొట్టు డట్టమోమట్టెచూచి
యట్టులైనను భట్ట నాకట్టువర్గ। మిక్కడనెయిత్తునను చు నీలెక్కనిలిగె.

శా॥ ముష్టిగ్రాహ్య ఒహూపవీతకము దోర్మూలా చ్ఛపచ్ఛోటికం
ప్రాధ్యాయ సమస్తపుస్తక వృతవ్యాసమ్ము రుమ్లానిమ
త్కృష్టధోంశుక నాగవల్లి తురగస్థపాణింజలి స్వస్తియా
శిష్టగ్రామ్య సుధీజనమ్ము చనుదెంచెం దత్పురీవీధికిన్.

సీ॥ ఇప్పుడే తెంచితిరే లెస్సలా మీపురాణంబు విందురారా చవారు
మవధానికె క్షేమమా సామమాద్యంతముల్ మావద్ద నభ్యసించె
మా.ష్యుఁడే వారిమాధ్వరి పిన్ననాఁడ మును చెప్పితిమి కాండత్రయంబు
సోహోహో హా కంటిమే హరిన్ మనజనార్దను సూత్రపాఠ మెందాఁకవచ్చె
నారసింహాయపేరిటి నడిమివాని। వడుగు చేసితిరో లేదొ వడుచు పెండ్లి
వింటిమే కద యనుకొండ్రు వీధిఁ జేరి। యుత్సవముఁ జూడవచ్చిన యాళ్వద్విజులు.

సీ॥ దట్టంబుగ నిటలపట్టిఁ బట్టియలుగాఁ బెట్టిన తిరుమణుల్ పేటులెగయ
గట్టిగాఁ గఁబ్రపన్న కట్టుగాఁ గట్టిన శీర్షంపుఁ దిరుముడి చేలలెగయ
మడకత్రోఁ బట్టు పచ్చడపుఁ గప్పులలోన జగ తిరుమణిపొడల్ సందడింప
నొకచంకఁ దిరిపగూడొక బుజంబునఁ దివాసానిన ముదిపిళ్ళ డంటినడువ
నళఘుసింగరి యుప్పళియప్పయాళు। వారుభట్టరు పాటరు వడఘునంబి
యప్పగా రాదిగాఁగల యఖిలదేశ।వాసు లాచార్యపురుషులు వచ్చిరచట.

క॥ పుడమి నమస్కారించిన। వడితోఁ జేయూఁది శ్రీనివాసయగారే
యడియేనని మొండొరులుం। బడి రయగాం ద్రసలు వెంటపట్టిన కచటన్.

ఉ॥ చేదలిరద్దముల్ గొనలఁ జేరిన వెండికడెంబులున్ మెడల్
పాదములున్ నొసల్ పసపుపట్టెలు వీనుల లక్కయాకులున్
జాదుకొనంగఁ బుట్టములు ఖాసెలఁ బ్రోల్గుదువంగ నేర్పరుల్
వైదికజాతి ముత్తయిదువల్ చనుదెంచిరి ప్రోలుచేరఁగన్.

ఉ॥ జెట్టియు బక్కగొల్లయును జేటికలిద్దఱు బంట్లు నెత్తిపైఁ
బెట్టిన బోనపుట్టికయుఁ బెంచినదాదియు మైలసంతఁగొ
న్నట్టిహయంబుపై యరుసునప్పల బాపనవెచ్చగాఁడు రాఁ
జుట్టపు రాచపల్లకులు చూడఁగవచ్చె నృపాలువీటికిన్.

చ॥ పసపిరుపూఁత మోమిరచ పట్టుపటంగను చీరగట్టి తాఁ
గసిబిసి యమ్మకమ్మనకుఁ గానివిజాళ్ళ నమల్పోలంతితో
నసిమి బుజంబుపై నిసుపునాని కటీతటిఁ గూనలమ్మ కో
కెసఁగిన కట్టుగట్టి యొకయింతి నడంగని రూరఁ గోమటుల్,

ఉ॥ ఎద్దులఁ జూచి మెచ్చుటల నిద్దఱుముగ్గురు నవ్వులాడుచో
గ్రద్దల గుంటుపోక కొఱకుల్ బసయొట్టుల జొన్నదుక్కిలో
నుద్దులనుద్దవుం బరువుఁ జూపుటలం బెడమూటచద్దులన్
గద్దఱికోడెరెడ్లు నడగాంచిరి గంజిమడుంగు రింగులన్.

ఉ॥ కట్టిన పెద్దపుట్టములు కమ్మలతోఁబడి కేల్గళంబులం
గట్టిన పైఁడిపాడములు గన్నడభర్తల నింటివద్దనే
పెట్టి తనూజుఁడల్లుఁడును బెద్దఱికంబున కంటివెంటరా
దిట్టలు రెడ్డిసాను లరుదెంచిరి పుక్కిటి వీడియంబులన్.

ఉ॥ నట్టువముట్టుకాండ్రు కెలనం బొరికుండలు పువ్వుదండలున్
బట్టిన బూదిగిన్నియలు పక్కెరముల్ పయిగంటుమగ్గపుం
బట్టురువారమట్టు శివబాపనతండము పండఁ గోఁడెకాం
డ్రట్టునిటున్ బరాబరుల నగ్రమునం దతికారులేగఁగన్.

శా॥ వీక్షానద్ధ విశుద్ధయాన మసకృద్వ్యాటీద చేటీసుతాం
సక్షుణ్ణాత్మకరంబు పశ్చిమచర స్వస్వర్ణ సంధాయకా
ధ్యక్షానీత భటార్భకంబు జననీతాలక్రియం బర్థ
వన్నిక్షేపంబు దిగంతదేవగృహ గాణిక్యంబు చేరెంబురిన్.

శా॥ లంకారాజ్య ధురంధరాభిముఖ లీలాభాష్య కృద్భవ్య ప
ర్యంకాభోగశయా శయార్పిత గదాహంకార నిర్భిన్న ని
శ్శంకాతంక విశంకటాసుర శిరస్సంయుక్త ముక్తామణీ
పంకానద్ధ కిరీటపాటన పటుత్వాశాయుధా శాంబరా.

క॥ విట్కింఖాణ ఘృణీ ప్రావృట్కాల పయోదరచిత వేణువినో
చ్చూట్కృదుత నాచమాముఖ! నిట్కాముక సకలసుకవినికర

పంచచామరము॥ మరుద్వ్రతా సుధాప్రవాహ మధ్యహృద్య మంది
మరుద్వృథా విరోధకృద్వి మర్దనాసికుర్దనా
గరుద్రుధాతుకార్థ బద్ధగంధ వాహనా
గురుద్రుధార్మికాప్తగుప్త గోత్రజైత్రకీర్తికా.

గద్య॥ ఇది శ్రీమద్రామభద్రభజన ముద్రకవి పట్టభద్ర కాద్రవేయ
సరస సారస్వతలహరీపరిపాక కాకమానిప్రబోధ బుధక
రామలింగభట్టపుత్ర కౌండిన్యగోత్ర భాగధేయ మూర్తి నామ
పాంచాలీపరిణయంబను మహాప్రబంధంబునందుఁ బ్రథమాశ్వ

పాంచాలీపరిణయము.

ద్వితీయాశ్వాసము.

శ్రీరంగధామపోషిత। సారంగలలామ చక్రశంఖశ్రేణీ
శ్రీరంగసీమకమలా। నారంగఫలామలస్తనన్యస్తకరా.

అవధరింపుము జనమేజయునకు వైశంపాయనుం డిట్లనియె.

గాంధారీతనయాగ్రణీరచిత లాక్షాగేహ భూహవ్యవా
ట్స్వనంజిక్కక యేకచక్రపురి భిక్షాదీక్షసంసార దు
స్స్వంఘుం దాటి ధరాసురాకృతులతో శ్రీసత్యవత్యాత్మజా
జ్ఞం ధర్మానిలశక్రభూముఖులు పాంచాలోత్సవోత్సాహులై.

సీ॥ అలఁతియరంగుమంజవికె యావపుబూడిద పూఁతకోఁత పెం
కెంపు గురంపునిండు ఘటికాక్రయధాన్యపుఁ గువ్వలాసనం
బులు గొఱెతోళ్ళు జాగిలపు ముంగిలిచట్టులు చట్టిమూఁతలుం
గలుగు కులాలగేహము ప్రఘాణము చేరిరి పాండునందనుల్.

తే॥ అట్టియిలు కాఁపుఁ బాడగని। సెట్టి యీపూఁటకిట వసించెదమిన్న
పట్టని యచ్చటఁగుంతిని। బెట్టి నృపులుచనిరి ధరణి భృన్నగరి పురికిన్.

వ॥ చనిచని పలుచని రాచనిలయంబులు దెలుపని వెలిపాళెంబులు గడచి [illegible] లడంచిన జడ చిత్రవర్ణ పర్ణతూర్ణ రతగపతగక్షత గాత్ర శతపత్ర [illegible] తా కలితాభినవ సౌరభ సౌభాగ్యనభస్వద్విభవ పరాభవ విధావిత [illegible] ధారంబగు పరిఘాపారవారంబు విడిచి యరాబులోనడిచి ధరాసురా[illegible] ంబు వెంబడింబడి యంబడరిన యంగడియంగడిం గదుపింప[illegible] చరణపట్టాంబర డంబర నూతనకేతన చామరస్తోమ రమణీయ[illegible] జపాకిసలయప్రసూన నానావితాన కాయమాన వితానంబు [illegible] కాశ రహితప్రవేశ కురుకురుకాశ కరూశ కోసలాది దేశాధీశ [illegible] స్కంధావారంబులు చేరి తదీయ భూరిభేరీ శంఖపణవ కంభాళాది [illegible] విశృంఖల ఘోషణాశేషమానుష కోలాహలంబులచేత నూతన[illegible] భంగివెయ్యారులునై యేరులు దెంచుకొన్న తెలుంగునస[illegible] బుల చందంబున ఘూర్ణిల్లుచున్న ప్రజం గాంచి యన్యోన్య [illegible] ప్రణామోపగూహనంబును బరస్పరబంధువృత్తాంత ప్రశ్న[illegible]

పరిణయపత్రికాపఠన కంపితోత్తమాంగంబును గగనయంత్ర విలోకన నిటలతటఘటిత
ప్రస్ఫుటితపాణియు నిజసహచర సుహృద్వియోగ ముహు ర్ముహు ర్వ్యాహృతలాక్ష్య
పాదాంగుష్ఠ దీర్ఘోత్క్షిప్త దాశావలోకియు శ్రవణరాహిత్య హస్తమస్తాభినయ వార్తా
ప్రవర్తకంబును ద్రౌపదీ కృశోదరీ దర్శన వసంతసమయా వ్యాధారథాంగాస్త్ర
లోకనా కులంబును పాంచాలీ సమాగమన కాలక్షేప నిజనివేశ పౌనఃపున్యగమనా
గమన కేవల వలమానమానసంబును నైన మానవసంఘంబునడమం జొచ్చి సమీహిత
సమీప సమీచీన చీనాంశుకాంచల సంస్పృష్టిమాత్ర సంతుష్టచిత్తులను వృత్తపక్షి
రుహాముఖ క్షణదాధ్యక్ష వీక్షణ క్షణక్షత క్షణక్షణ క్షుత్పిపాసాక్లేశులను నిర్గుణ
సమ్మర్ద మధ్యమిథ్యామధ్య హాస తుక్కాలటాకులస్థల కులవిమర్శ దూరదర్శ విపశ్చి
ద్విటులను ననేకహాయనంబుల కగపడి యొండొరులం గొంగులాడిసి వ్యవసాయ
వ్యవహార ఋణవ్యాజంబుల కెమరుపలుకులం గొట్టులాడు నాగ్రహారిక గ్రామ
ణులను గాలుమెట్టుటకుం గేలుదట్టుటకుం జీరచించుటకుం గేరడించుటకు నిష్టం
కించి ముష్టాముష్టిఁ గచాకచిం గలహించువారల వహించుకొని చేపట్టుకుం బూన
జానపదులును బదుగురైదుగు రత్తఱి నద్దులై పిడిగ్రుద్దులాడటకుఁ గాలుద్రవ్వు
నితరేతర త్రుటితోపవీత జానుతలాంగుళీ పంచకసంచర మష్టపరిభ్రష్ట పరిణయా
ష్టాదశవత్సర మత్సరభూవియచ్చర వత్ససముచ్చయంబులనుజూచి నగుచు సవ్య
సాచిముఖులు కృతహోమధూమ ప్రకాశంబు వినిర్మితయంత్ర మత్స్యంబు గంధా
క్షతమాల్య సమర్చిత పంచకాండ ప్రకాండ కోదండ దండంబు చతుస్సీమా పరి
వృత కుసుమవాసనాలంకృత సర్వసర్వంసహాధిప విరచిత సమంచన్మంచ సంచ
యంబు పాంచాలగోత్రాకళత్ర వేత్రధారాదూర నివారిత మనుజవ్రజంబు మహా
రాష్ట్రభటభుజాలంబి చర్మభస్త్రికా శస్త్రపన్నీర ధూతధూళిపాళిభరంబు కప్ర
సామ్రాణిధూప ఘుమఘుమాయమానంబగు రంగప్రదేశంబు ప్రవేశించి రంత.

ఉ॥ ముక్కరఁ బెట్టి గట్టి హురుముంజి చొకారపు ముత్తియంబు చే
ర్పక్క యమర్చి చెక్కులను జొక్కపుపంజుల కమ్మలుంచి య
వ్వక్కన మీఱుమేలు కడియమ్ములు గొమ్మని వ్రేలిపచ్చరా
చెక్కడపుంగరంబు దయచేసి తనూభవఁదల్లి వంపినన్.

గీ॥ తెఱవనైకె దండయంది యందియలు మ్రోయఁ గంకణకరాబ్జహతిఁ గాంచి గల్లుమనఁగ
గచభరము చావలగ్నముల్ కంపమొందఁ గంబుకంధర యంతఃపురంబు వెడలి.

సీ॥ పాదమొక్కటి పట్టుపరపుపైఁ బవళింప మెట్టికపై యంఘ్రి మెలఁతయొత్త
నవటుపై నెరుగూఁత హస్తతలంబొప్పఁ గడమకేల్ విరిబంతిఁ గొఁరిలింప

నౌరకపోలము సఖి సూక్తికిఁ బనియానన నొకచెంప మకరిక కొండఁబడంగ
దామూఁడ్క నుకురతటంబు పైన టియ్యింప వలచూపు చేమోడ్పు చెలువఁ బిలువ
నడిమిసావడి కొక్కింతపడమరంట। చక్కిచిక్కొమ్మ తుదపనుల్ నిక్కుచొక్క
టంపు టేకాంతసౌధంబు టూకులోన। యువతి పాంచాలి కొలువున్న యవసరమున.

శా॥ గల్లతటంబునం జెమటగ్రమ్మ హుటాహుటి బోటివచ్చి యో
పల్లవపాణి నిన్ బిలువఁబంపిరి నన్నిట రాజుగారనం
బల్లకియెక్కి యా గౌరకొమారిత గొల్లలు సౌవిదల్లులున్
జిల్లరదాదు లూడిగపుఁ జేడెలు చెంతల సందడింపఁగన్.

ఉ॥ కట్టలుకట్టనై తనదు కట్టెదుటన్ జయవెట్టి పాటనల్
పెట్టెడుసొమ్ము పెట్ట గౌరబిడ్డయి పుట్టుటకున్ ఫలంబు నెం
దిట్టి మెయారమిట్టి యొఱపిట్టి గభీరత యిట్టి రాజసం
బిట్టికుమారిఁ గంటిమె మహిన్ మహియంచు రహిన్ నుతించఁగన్.

క॥ అల్లనఁజని రంగస్థల। మల్లంతటఁ గాంచి కాంచి కాంచితఘంటా
వెల్లన్నతి కటికార్భటిల్ల। బల్లకిడిగి పల్లవోష్ఠి పదచారిణియై.

సీ॥ జొత్తపొత్తి రుమాలు బిగివెన్కఁ గట్టిన హొగ్గడుల్ కైవార ముగ్గడింపఁ
గడవన్నెయడపంబు గట్టి సావడ చెక్కు శుకవాణి తెలనాకు చుట్టియొసఁగ
గోర్న్మల రుచితటిద్ద్యుతులు తోరణకట్టు రమణుతిద్దలు చామరములు వీవఁ
గంకణపక్వ నిక్వణము జక్కిణిద్రొక్కఁ గరటియాన యొకర్తు సురటి విసరఁ
బిక్కటిల్లిన చనుకట్టు బిత్తరింప। కొలయలరగ లిందుముఖు లండనొఱసిపట్టఁ
గడమ యుడిగంపుఁబడఁతుకల్ కదియ నరుగు। దెంచెఁ బాంచాలి రంగప్రదేశమునకు.

సీ॥ నెఱిపెట్టికట్టి నిండుచెంగావిపైఁ గాంచికాఘంటికల్ కళవళింపఁ
గులుకుగుబ్బచనుంగు కొంగులో హారాళి లేమౌక్తికంబులు లెక్కగొనవ
వెలలేనిసరి కెంపులకమ్మపంజుడాల్ తేటచెక్కులఁ బిల్లదీపులాడ
లలితసీమంతలలంతిమణిశ్రేణి వేణిశ్రోణీభర క్షోణిగు నియఁ
బాణి నింద్రాణి కడియంపుటాణిపాణి। ముత్తియంబులు వెన్నెలమొలక లెత్త
మట్టియలు మ్రోయ నూతనసామ్రాజ్యలక్ష్మి। రమణి రాణించె రమణీయరంగధరణి.

క॥ రాజు ద్రుపదుండు రాజ। ద్రాజన్య సమాజముల యథాస్థానములం
దేజమున నుంచి వారలఁ। బూజలు గావించె సదయపూర్ణ హృదయుఁడై.

గీ॥ అప్పఁడొప్పులకుప్ప కకుప్పవిభులఁ। దప్పకంటబు ప్రభులఁ గందర్పనిభులఁ
గొప్పకన్నుల జెప్పలు విప్పికనుచు। నిప్పపూదండఁ గొనినడల్ గుప్పళించె.

క॥ గంధవహ సఖసమీపగ। గంధాక్షత పుష్పధూప కల్పిత పూజా
బంధుర ధనురస్త్రముల సు। ధాంధఃపథయంత్ర మత్స్య మటుచూపిపడిన్.
శా॥ ఆవేళన్ ద్రుపదాత్మజుండు సహజాహస్తాబ్జముంబట్టి బా
హావిన్యాసమెలర్ప దిక్పతులతో నాడెన్ ధారత్ వింటిరా
యీ విల్లెక్కిడి యెవ్వఁడేని గగనప్రేక్ష్యోచ్చలల్లక్ష్యమున్
రీవిన్ బంచశరిన్ హరించినయతండే భర్త యిక్కొమ్మకున్.
శా॥ బాహాస్తంభ విజృంభమాణ బలశుంభత్కీర్తికిన్ జాపవి
ద్యాహంకార పరాక్రమక్రమణ దక్షారాతికిన్ ఖ్యాతికై
యాహా నేఁడిదె కేల విల్లుగొని లక్ష్యంబేసి పాంచాలిఁగొన్
బాహూత్పన్నన కిట్టిచో నొడలు డాఁపంజెల్ల దొక్కింతయున్.
మ॥ అనియాసల్ గనిపించనాడి ప్రభుచర్యల్ గాంచి పాంచాలి కి
ట్లనుదిగ్దేశ మహీశకోటి భవదీయఖ్యాత కళ్యాణ ద
ర్శనవాంఛం జనుదెంచెఁ గాంచితె జరాసంధాంశు మద్భూ సుయో
ధన దుశ్శాసన శల్యసాళ్వముఖ నేతల్ వీరు శాతోదరీ.
మ॥ ఇతఁడంగేశుఁ డతండు కేరళవిభుం డీరాజు చేదిక్షమా
పతి వీఁ డాహవదోహలాహిప మహాబాహకలోరాసి ఖం
డిత ఖండేతర గర్వధూర్వహునుఁ డీనేపాళుఁ డారట్టక
క్షితిపాలుండు విలోకనీయుఁడు సుమీ శీతాంశుబింబాననా.
శా॥ ఏరాజుల్ సరిసాటి సోదరశతం బిర్వంకలం గొల్వఁగా
రారాజు న్మరిచీరికింగొనఁడు నీరంధ్రప్రష్ట సంపత్కళన్
రేరా జన్వయకర్తగాఁగల కులశ్రేష్ఠున్ గళాకోవిదున్
రారాజుం గనుగొంటె మానధనున్నిన్ రాకేందుబింబాననా.
శా॥ అర్ణోరాశిఁ దృణీకరించి వెలిచెట్టట్టిట్టు గావించి దృ
క్కర్ణస్వర్ణ పదాంగద ప్రియసఖుం గద్దించి యుద్దామ సం
పూర్ణోదారత నీడుజోడుగనఁ డీభూలోకచింతామణిం
గర్ణుం గంటివె వర్ణనీయుఁ డబలాకర్ణాంత నేత్రోత్పలా.
సీ॥ కాంభోజ భూభర్తఁ గంటివా కమలాక్షి వరహయారోహ రేవంతుఁడితఁడు
కాశ్మీరమహికాంతుఁ గంటివా కంజాస్య కుంకుమపంక భోగాంకుఁడితఁడు
గాంధార ధాత్రీశుఁ గంటివా గజయాన సప్తతంత్రీవాద్య చతురుఁడితఁడు
గౌళధరాధ్యక్షుఁ గంటివా కనకాంగి సంగీతవిద్యా ప్రచండుఁడితఁడు

కుంతలాధీశుఁ గంటివా కుందరదన। వదనఘూర్ణితపూర్ణిమా వరనభేందు
మందగమనా ద్వయీ ధూయమానచమర। వాలహేలాచల త్కచ వ్రాతుఁడితఁడు.

క॥ అహిత మహీతలధవజవ। సహితాహవ మహితబాహు జయధూర్వహునా
గ్రహగహన దవదహనునిఁ గ। మహామహునిఁ గంటె వీనిమహి శాదహనుఁ [illegible]

సీ॥ అకళంకవరపంక హరిణాంకహైమాంబు గంధసారము వాఁడు సింధునృపుఁడు
స్వర్గణాభినుతశోభి మృగనాభి శాదంపు గీరునామము వాఁడు కేరళుండు
ఫణిబృందకురువింద మణికుండలయుతంపు సిగతాయెతులవాఁడు మగధరాజు
కటిబద్ధపరిశుద్ధ పటనద్ధకాంచన త్సరుకఠారము వాఁడు దహళనృపతి
మంజుహారుముంజి ముక్తానురంజిచరణ। కంజమంజీర రుచివాఁడు [illegible]
కుంజరుఁడు మంజులామోద వంజులాగ్ర। కబరికావిభ్రమము వాఁడు [illegible]

సీ॥ హేమభానుమేనల్లుఁ డితని లావణ్యంబు దలఁచిన మశకమాత్రమ్ము సుమ్ము
శతపత్రదాయాదుఁ డితని తేజంబు ముందరను ఖద్యోతమాత్రమ్ము సుమ్ము
చతురాననబ్రహ్మ యితనిపొక్కిటి తామరకుఁ బరాగాణు మాత్రమ్ము సుమ్ము
నిఖిలప్రపంచంబు నిక్కమీతనిడొక్క ప్రక్కకు మెతుకుమాత్రమ్ము సుమ్ము
మనుపఁబుట్టింపఁ ద్రుంపసమర్థుఁ డీవి। భుండు పదియారువేలాఁడు పిం[illegible]
మిండతీకమునఁ గడముట్ట కుండుమనసు। వాఁడువీఁడమ్మ యదువంశ [illegible]

సీ॥ అనిరుద్ధుఁ గంటివా యనిరుద్ధబలశాలి బాణకన్యా బహిఃప్రాణమితఁడు
బలభద్రుఁ గంటివా కలభద్రఢిమసారు రేవతీ గుణవతీ జీవమితఁడు
ప్రద్యుమ్నుఁ గంటివా ప్రద్యుమ్నకేయూరు రతికథాశ్రుతివిధా రసికుఁ [illegible]
సాంబునిఁ గంటివా కంబునిభగ్రీవు లక్షణాక్షేక్షణాపక్షమితఁడు
సాత్యకియితండు కంటివా సత్యకీర్తి। నర్తకీహస్తగళిత సంతానసూన
మంజరీకారితానంత మండలాంత। తారకుఁడు శౌరితమ్ముఁడో [illegible]

గీ॥ అనుచుఁ దోడెచ్చరించఁ గన్గొనుచు రాఁగఁ। గనివిని యెఱుంగని విలాస [illegible]
పొచ్చెమించుకలేని యమ్మచ్చెకంటి। యచ్చెరువునొంది మెచ్చె రా[illegible]

క॥ పాంచాలీచంచన్మణి। పాంచాలీ కనదురోజపాళింజూళిం
బాంచాలీ కృతకుకురా। ట్చంచల దృక్పంచరీకచయముచరిం[illegible]

సీ॥ జడవగుల్ కొనుచూపు జలదాంతచంచల యలనవ్వుచూడ్కి వె[illegible]
కెమ్మోవిపైదృష్టి కెంపుతో నీలంబు కుచయుగాపాంగంబు సుధర[illegible]
మొఱుఁగారుపై వీక్ష మిహిరజాంబు చరంబు వలుదపొక్కిలి దిన[illegible]
జఘనావలోకంబు జగతినాఁటినయమ్ము చరణకటాక్షంబు [illegible]

లోచనానందమొందఁ విరోచన ప్రభాచణా చక్రవాళా చలాచలాస్థ
లీచలత్ప్రభులతను నారాచమైన। రాచకొమరిత పాంచాలి చూచునపుడు.

సీ॥ కోసలాధీశుండు మీసముల్ వడిగొల్పె నంగిచేతులఁద్రోచె నంగవిభుఁడు
జముదాళిలోఁజేయి సవరించెఁ గురురాజు శకభర్తచౌకట్లు చక్కఁదిద్దె
గౌళభూభుజుఁడు బాగాలకుఁ గైసాచె బంటుపైనొరిగె అంపాకన్నృపతి
చీరంబుతో బిల్లుబిగినెఁ గాశ్మీరుండు దహళుండు పూబంతి తావిగొనియె
సూరసేనుండు భుజములుచూచుకొనియెఁ। గుంతలములింతయొగదువ్వెఁగుంతలుండు
చంచల దృగంచలములు పాంచాలిఁజేరి। యించుకించుక మీఁదవర్షించునపుడు.

మ॥ ధృతిదూలింపని పార్థివుండు మరుబారిం గాసిలంబోని భూ
పతి భూషింపనిరాజు భ్రాన్పడని భూపాలుండు చేతోగతిన్
నతిగావింపని మేదినీశుఁ డొకఁడైనన్ లేఁడు పాంచాల రా
జతనూజాతనుజాతనూతన విలాసప్రౌఢి సామాన్యమే.

గీ॥ కలజనంబుల తలఁపులో వలపుగరఁచి। కరువుగట్టిన బొమ్మ యాకలికికొమ్మ
ముజ్జగంబులు మోహాబ్ధి మునుఁగు టెట్లు। వనితపాంచాలియనిపించుకొనుటయెట్లు.

సీ॥ తులఁదూఁగు మౌక్తికంబులతోడ దంతముల్ లలితగాత్రము కల్పలతనుసంగఁ
బాలిండ్లువెచ్చించు భర్మకటాహముల్ ధరదయచేయు నితంబతటము
తిలపద్మములనిచ్చుఁ దీర్ఘనముక్కు మోమంబరంబుఫలించు నసదుఁగొను
నతనాభిశోభి పున్నాగంబుగొమ్మను బృథుచామరము సమర్పించువేణి
యెంచఁదగునీవితీవిఁ దేలించెనౌర। కాకయుండిన ఘనకీర్తిగలుగు టెటులు
పటుకిరీటంబుగల నరపతికిఁగాని। కొంచెగానికి దొరక దీకువలయాక్షి.

క॥ కడుమింటిపోల్కి విడుమీ। నడుమింతయుఁగానరాదు నఖముల రేఖల్
నిడుమించు లీనుకన్నులు। నుడుమీనంబులకు నెక్కుడో హెూ చెలికిన్.

క॥ చెవులారఁ బల్కుపల్కుల్। చవులా మకరందమునకుఁ జవులాదంత
చ్ఛవులాహా కుచములకో। కవులావర్ణించువారు కవులా చెలువన్.

మ॥ చంద్రాంతఃపుర కామినీమణి విలాసంబుల్ విలోకింప మో
యింద్రాదిత్య భవావరోధమహిళా హేళాకళల్ చూడ మో
సాంద్రంపుం బసిపాపయల్లు నవలాసౌందర్యమీక్షింప మో
రుంద్రశ్రోణులు మందగామినుల యారుల్ సాటియే దీనికిన్.

శా॥ ఒయ్యారమ్ముల యిక్క యిక్కలికి నేత్రోత్ఫుల్ల విద్యుల్లతల్
వెయ్యారమ్ముల కమ్మవింటిదొరకున్ వెచ్చించుఁ బొమ్మంచులం
బయ్యాడుందల మంచుబిబముల సంబాళించుఁ గెమ్మోవి తా
లియ్యాఁడుందలమిన్న చన్నుగవతో నీడ్గాగిరీడావళుల్.

ద్వితీయాశ్వాసము.

మ॥ ఉత్తుంగంబుల డాలు మేలునగు మోముప్పక్క దృక్కోణమా
ప్లుతాలాపములాడు చేసనలతో నిట్టూర్చ చక్కట్టు హా
సృష్టి గట్టు నడంగు మధ్యమనుచున్ మూర్ధన్యు లర్థించి రా
కృష్ణస్వస్ను సహోదరీమణికి నేరీసాటి నారీమణుల్.

శా॥ ఈ లావణ్యవతీశిరోమణి తనూహేలాకళావార్ధిలో
నోలాడంగలవాని భాగ్యమెసుమీ యోగ్యంబు సాధ్యేతర
శ్రోయత్వం బెడలింపఁగూడనియెడన్ బ్రోద్దామసంచారి భూ
పాళింబోలి మదాళికుంతల వివాహంబౌదు మంచుం దొరల్.

ఉ॥ తక్కుకొన మంచె దిగ్గుకొర దట్టిబిగించఁగఁ జూచు రాజు దు
స్ఫుటి కటిఁగట్టు పార్థివుఁడు ప్రజ్ఞలు పల్కుచుఁ గార్ముకమ్ము చెం
గటికి రుజెంచి కాంచి విలుకైఁ గదలింపఁగనోడి గుండియల్
తొటుకుతొట్టుకొ్కనన్ దిగులుదొట్టిన భూభుజుఁడన్యు నయ్యెడన్.

మ॥ పటుచాపంబుఁ గదల్చు టెట్లు కదలింపంగూడదుఁగా కెక్కుపె
ట్టుట యెట్లెక్కిడుఁగాక యాకసమునన్ డోలాయమానంబుగాఁ
జటులంబైన శరవ్య మేనుశరముల్ సంధించి త్రెళ్లింగ నే
యుట యెట్లంచొకకొందఱుండిరి నిరుద్యోగాత్త చిత్తంబులన్.

మ॥ జవసత్త్వస్థిర సంధిబంధుఁడు జరాసంధుండు ఘోరంబు త
క్కువగా నెక్కిడి యుక్కుదక్కి పడియెం గోదండ దండాహతిన్
యవమాత్రంబు కొంతగా గుణము కొప్పందించి చేజాఱితా
మవలంద్రెళ్ళెకి శల్యనీల శిశుపాలాదుల్ ధనుర్ఘట్టనన్.

సీ॥ కఠినకోదండంబుఁ గాంచి దండముఁబెట్టి తిరిగిచూడక పోయెను [illegible]
దీనితో గొడవేల పోనిమ్ము రమ్మని లాటుఁదోడ్కొనిపోయె భో[illegible]
తమపట్టి నాకని కీసమకట్టి వశపోని విలువెట్టిరనితిట్టి విరటుఁడ [illegible]
విలుమట్టనేల రోఁతలుపుట్టనేల యీ యిలమెట్టరాదని [illegible]
చాలుఁ బదివేలువచ్చెఁ బాంచాలిదొరకి నట్టెకదనేఁడు [illegible]
గుట్టుతోనని తనవచ్చినట్టి తెరువె। పట్టె ఘోట్టాణుఁగూడి యా[illegible]

చ॥ బలదేవాదులు యాదవుల్ పదరినం బాంచాలి కొంచెంపువా
రలకు గుండడు గూఢరూపముల గోత్రా దేవసంఘుంబు [illegible]
పలనున్నారదె పాండవేయులకె లభ్యంబౌ వృథాయత్నముల్
వలదంచున్ వసుదేవసూనుఁడు వడిన్ వారించెఁ జేసన్నలన్.

క॥ నీలశిశుపాల పౌండ్రనృ। పాల జరాసంధలోక బంధుతనూజుల్
చాలించి వెనుకఁదిగిచిన। వేళన్ దివిజేంద్రసుతుఁడు ద్విజసభ వెడలెన్.

క॥ వెడలి కడుఁబుడమి నల్లడ। గడగడఁ గంపింపఁ గదలి కదళీకాండం
బాడియు కరివోలె వలగా। నడిచి నతుల్ చేసి ధనువునకుఁ జేసాచెన్.

ఉ॥ అక్కటు దిక్కుటీరసటు దాహవతేజులు రాజులెల్ల వి
ల్లెక్కుడ లేకయుండ ద్విజుఁడెక్కుడ కార్ముక కర్మమెక్కుడ
మ్మక్క యితండు విప్రకుల మాఱడిపెట్టె నటంచుఁ గొందఱే
యుక్కును లేక యిట్టిపని కొగ్గునెయంచు చొకకొందఱాడఁగన్.

శా॥ పూర్వాభ్యస్త శరాసనంబులేఁ గరాంభోజంబునం బట్టి వి
ల్లార్వీ ధూర్వహానంబుగాఁగ నవలీలన్వంచి పంచాస్త్రత
గ్గీర్వాణాస్త్ర శరవ్యమవ్యయగతిం ద్రెళ్ళంగ నేసెన్ సురల్
శర్వాణీశుఁడె యీతఁడంచు సుమవర్షంబుల్ ప్రవర్షింపఁగన్.

శా॥ వీనిం గన్నది తల్లి గాక నరుఁ డుర్విం బుట్టినం జాప వి
ద్యానైపుణ్యము లిట్టులుండవలదా యారా భుజాగర్వ మా
హా నిశ్శంకధృతిన్ సతేజుఁడు ద్విజుం డాభూభుజుండంచు స
చ్ఛానం గాంచు వియచ్చరోచ్చయము మెచ్చంజొచ్చె విన్వచ్చునన్.

ఉ॥ ఎంతటివన్నె దెచ్చె గుఱియేసి యితండు ద్విజన్మజాతికిన్
వింతయటంచు రాజులగణింపక తిట్టుచు గేలిగొట్టుచున్
గంతులువైచుచుం దలకుఁగట్టిన చెంగెగవైచి పట్టుచున్
గొంతులురాయఁ గోయనుచుఁ గూఁతలు వెట్టిరి గ్రామ్యభూసురుల్.

క॥ మనలో మనమిటు పొరిచూ।పున నుండిన నుంటిమేకముగ నుండినఁ గుం
భిని యేలమెయని భృగురా।మునిఁ దిట్టిరి శ్రోత్రియోత్తములు ముంగోపుల్.

ఉ॥ ఆసమయంబునం దజహయాసమయాన యొయారిరంగ సం
వాస వసత్పరిసన్న ముఖువాసవసంభవు సాయకాసనా
భ్యాస నవప్రభావ వృషభాసన శాసనవాసనాభరున్
బ్రాసవదామకంబు మెడపైసవరించి వరించెఁ బూజలన్.

శా॥ పాంచాలాత్మజ పాండునందను వరింపంగాంచి మష్మెల్ల రాఁ
బంచెం బంచనవాఁడు చుట్టుముబలెం బట్టిన్ సమర్పింపక
భాగించ చ్ఛంచలలక్ష్యమేయుమని మాయల్ పన్ని కన్నెం బ్రసా
దించె న్విప్రునకంచు నాగ్రుపనుపై దిగ్రాజు లత్యుగ్రులై.

శా. రాజన్యాధముఁ గొట్టి పట్టణము చూఱల్వట్టి రాజ్యంబు వి
భ్రాజద్వైఖరిఁ గట్టికొన్నఁ గద కోపం బాఱుఁ బాఱుండు దో
స్తేజశ్చేది తలోదరింగొనియె భూదేవుండ నధ్యుండు ని
ర్వ్యాజుండే లతఁడుండ నిమ్మని రణవ్యాపార మేపారఁగన్.

క. పాంచాలరాజుఁ గదిసినఁ । జంచలపడి యతఁడు విప్రసభ మఱుఁగు చొరం
గాంచి ద్విజకోటి నిజబా । హాంచిత దండంబు లెత్తి యనికిం దొడరన్.

ఉ. కన్పడి నవ్వుచుం బలికెఁ గాంచనగర్భ కులోద్భవాళితోఁ
జిన్నలు మీరు సాఁపునకె శిష్యునిఁ జూడుఁడు క్రొవ్వెదల్పెడన్
విన్నవఁ గ్రొవ్వెదం గల యశేషవిరోధుల యాశిరోధులన్
జిన్నఁగఁ జుప్పరించు ననుఁ జెంతలఁ గన్గొనుఁ డందఱుండఁగన్.

క. అనికాంచి యనికిఁ గొంచక । చను దెంచిన కురుబలంబు శతమఖజుఁడు వి
ల్గొని నిలిపెం గోపాటో । ప నటత్ఫణిబృంద మనకు బదనిక వోలెన్.

క. గా ఏపి మొనసి చండిమ । గండిమ విక్రమము వాఁడు గాఁడెనఁ గాను
ద్దంతరు వెత్తి మారుతి । దండధరుండెనఁగ దండదార్ఢ్యనునంతన్.

క. బలభిన్నందనునకుఁ గురు । కులతిలకున కపుడు పోరు ఘోరంబైనన్
దలవడఁకఁ బఱచెఁ బరచయ । మెలుఁ గెఱుఁగుఁగన్ జేసి రెడ్డియెఱుఁగునటుంచున్.

శా. తాలోత్తాల ధనుర్ధరుఁడు నరుడండడంతం జెంత నేతెంచు దో
స్సాలాంకుండు మరుత్తనూభవుఁడు లక్ష్యం జేసెనం బోవు న
స్సాలాశాంగుఁడు ధర్మజుండు కవలప్పాద్యాశ్వనుగుల్ సుమ్మనం
డాలధ్వంసకు శీతలోక్తికలరెం డాలధ్వజుం డెదుర్యోఢన్.

క. త్రిజగన్నుత బలమాద్య । ద్భుజునకు దుశ్శాసనునకు ద్రుపదసుతునకున్
విజయునకుఁ గర్ణునకు వా । యుజునకు శల్యునకు ద్వంద్వయుద్ధం బయ్యెన్.

మహాస్రగ్ధర॥ నరు దాఁకెం గర్ణుఁ డంతం దరణితనయునిం దాఁకె గాండీవి తద్దు
ర్ధర దోర్దండాగ్రజాగ్ర త్కుటిల ధనురితాస్త్రంబు లభ్రింబు గప్పెన్
నరుండొప్పెన్ శౌరిరొప్పెన్ ఖగములవిడుపుం దప్పెనప్పార్థుకుష్య
చ్ఛరధారల్ చేరివారింపఁగ వసమరి భాస్వత్తనూజుండు పల్కెన్.

శా. అంభోజాప్తతనూజుతోడ ననిసేయం గార్తవీర్యారి దో
స్స్తంభధ్వంసి పురారివైరి రణవాంఛం బట్టి కేల్గట్టి మా
న్యుంభీసంభవు ద్రోలఁ బెట్టిన ప్రవీణుండే మొ యన్యుండు త
ద్గంభీరాస్త్ర నిపాత మోర్వఁగలఁడే ధాత్రీబుధగ్రామణీ.

ఉ॥ నీజగవిటినేర్పునకు నీభుజశక్తికి నిచ్చ మెచ్చుతిం
జాజయశీలనానరుఁడు సూతజ చెప్పిన వారిలోన నే
రాజనుగాను విప్రుఁడఁడు గానకు రాజనటన్న సగ్రభూ
తేజము జేయుమంచు సవిత్ప్రియనందనుఁడేగె వెన్కకున్.

సీ॥ అనిలనందనుఁడు శల్యుని మొగంబై చెట్టుపడవైచి చూరఁబాఱిపట్టుకొనినను
పట్టుపోఁదట్టి యుబ్బల్లిదుండల్లటు బిల్లమీఁటినయట్లు భీముఁజమ్మె
జిమ్మితౌనని భీమసేనుండు దృఢముష్టిఁ దప్పించుకొమ్మని గుప్పెలొమ్ము
లొమ్ముగ్రుద్దిన నింత సొమ్మసిల్లక మద్రభూభర్త చనుమరఁబొడిచియార్చె
పొడుపువిడుపును గెంగేలియడఁపు గెడపు
నిడుపు గుఱుచల నడుపురా ముడుపులెంచ
జడుపులెంచని తోఁడెటి. డుప్పుమేటి
మాత్రియన్నయుఁ జెనఁగి రున్నిద్రపటిమ.

క॥ వడముడి శల్యునఁదొడిఁబడఁ। బుడిసిటిపట్టుగను బట్టి పుడమివడఁకన్
బడవైచిన మొదనొడలన్ । గుడిగొను దమ్మతఁడు తుడుచుకొనుచుంజనియెన్.

ఉ॥ భార్గవుఁడుం గిరీటియును భర్గుఁడె కాకల భానుసూనుతో
మార్గణమేయుచోట మతిమానుసులే బలిభీమసేనుఁడున్
దోర్గతశీరుఁడొక్కరుఁడె తూఱిపెనంగఁగ శల్యుతోడ వీ
రార్గుటి మించిరెవ్వరొకొ యంచు సుయోధనముఖ్యులాడఁగన్.

శా॥ అన్యావార్యములైన కార్యములు చేయంబూని పాంచాలరా
ట్కన్యారత్నముఁ బత్నిగాఁగొనిరొ లక్ష్యంబేసి యీభూసురుం
డన్యార్థంబులు మానిపొండనుచుఁ గంసారాతి వారింప రా
జన్యానీకము లంతట న్నిజనివాసక్షోణి చేరెందగన్.

॥ అట్టిహరిపట్టి కోలం। దొట్టున యంత్రంబుపడిన దొరలాత్మధరల్
మెట్టిరి పుణ్యము చెల్లిన। పట్టున నుడురాజి పుడమిఁబడిన కడంకన్.

॥ అక్కుమక్కుర పదిలమోయమ్మకమ్మ' యొ[illegible] గవదకట్టితగట్టు
బొట్టుజతనంబు ననుజకఁ బెట్టుకొమ్ము [illegible] నడిచిరి చేడెల్లె.

మ॥ వనజాక్షీకుచఘర్షహర్షరస [illegible] ప్రాం
చన భూషాహృతి గూఢసంచర [illegible] బర్వాభి
స్వనదన్యోన్య తనూపగూహనవలత్సంసారి సమ్మిశ్రమ
జ్జన సమ్మర్దము మర్దళాద్యసిన దాస్పష్టోక్త మిష్టార్థమే.

శా॥ ఈహా శైబున సిల్తమింతయన మీరే వైష్ణవుల్ నేఁటికిన్
హాహావాములు తత్త్వవాదు లదయుల్ పాపాస్వయంపాకమే
లాహల్లైఁ గలదన్న మందరుబుధుల్ యజ్వల్ విధూతక్షుధన్
జ్జేజే రేద మూరికంచుఁ బ్రజజాతిన్ విచ్చు మొగ్గైరడిన్.

ఉ॥ విభవము లెల్లఁ జూచితిమి వేడుకదీఱ దిగంతరాగత
ప్రభుఁ గరంబుఁ గాంచితిమి బత్తెము చెల్లెను గుట్టుతోడ నేఁ
డభిమత మాత్మదేశముల కందఱ మేగుటయంచు భూసురుల్
రభస లసద్గతిం దమపురంబులు చేరఁగవచ్చి రంతటన్.

ఉ॥ తెచ్చిన చల్దికూళ్ళతిని తిత్తులబియ్యము గార్చి కాసులన్
విచ్చు మొనర్చి వక్కలును పీఠము చేసియుఁ గోకమాసియున్
వెచ్చనినీళ్ళవాసి పాదివేసియు జానపదోచ్చయంబు ము
న్వచ్చిన యుబ్బుతోఁ దిరిగివచ్చె హుటాహుటి నూళ్ళు చేరఁగన్.

క॥ ఆక్షణమునఁ జనిరంల బుభుక్షితనూభవులు ద్రుపదపుత్రీమణితా
క్షిక్షాశన దీక్షాదళనక్షమ నిజభాగ్యలక్ష్మి నావెనుదగులన్.

శా॥ కావేరీసరిదంతరాళ పులినక్ష్మామధ్య విధ్యంతరా
ధ్యావాసానత కృత్తివాస కృపణార్తత్రాణ లోలానుకం
పావాలా తపసీయచేల రవిచంద్రాక్షాలయాలంకృతే
క్షాపక్షా సరసీరుహాక్ష గజరక్షాదక్ష దీక్షానిధీ.

క॥ ధైవతకులక తీరవ దైవతగాంధార తాన తతగానకళా
కోవిదవైరించని నానావైపంచి ప్రపంచనమితశ్రవణా.

పృథ్వి॥ జటీకృతపటీపతి స్వప్నుదు సాదపాదచ్ఛటా
పటీకృతఘటీ కుచద్వితయ గోపకన్యాఘటా
ఘటీకృతఘటీ కవత్పతి విధాత్ర సంధ్యానటా
నటీకృతపటీరజిన్మధు బిభేదకీర్త్యుద్భటా.

గద్య॥ ఇది శ్రీమద్రామభద్ర భజనముద్ర కవిపట్టభద్ర కాద్రవేయాధిప వర
సమాగత సరససారస్వతలహరీపరిపాక కాకమాని ప్రబోధబుధకవి సార్వ
భౌమపౌత్ర రామలింగభట్టపుత్ర కౌండిన్యగోత్ర భాగధేయమూర్తి ప్రణీ
త మైన పాంచాలీ పరిణయంబను మహాప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.

పాంచాలీపరిణయము.

తృతీయాశ్వాసము.

క॥ శ్రీరమణీ హీరమణీ। భారమణీయాగ్రనఖర భరితకపోలా
ఘోరేతర భూరిచేలా। శ్రీరంగవిమానశయన శీతలనయనా.

వ॥ అవధరింపుము జనమేజయునకు వైశంపాయనుం డిట్లనియె.

మ॥ తులసీమృత్తిలకుల్ విశుద్ధదశనుల్ దోరంగుళీ కాశికా
స్థలముద్రాంకిత తామ్రముద్రికఁ బ్రభాతస్నాతఁ బశ్యాల్లగ
త్ఫలితశ్యామశిఖుల్ పురాతన పరీతక్షౌమ లంబశ్రవ
శ్చలవర్ష వ్రతతంతుఁ గుంతిఁగని వాంఛన్ మ్రొక్కిరంతన్ సుతుల్.

వ॥ మ్రొక్కి యక్క యొక్కభిక్షంబుఁ దెచ్చితిమనఁ దత్క్షణమ దక్షిణదిగ్రక్షతనయా గ్రక్షోణిరాణించు నప్పద్మదళాక్షి మీరేవురు నుపయోగింపుండని పుండ్రేక్షు ధర్మసామ్రాజ్యలక్ష్మి నాఁబశ్చిమక్షితి వీక్షింపందగిన యరవిందాక్షిం గటాక్షించి ధర్మభీతయై మాత ధర్మతనూజాతున కిట్లనియె.

శా॥ కంటే కన్యకయౌ తెఱుంగకయ భిక్షంబేవురం బంచుకొం
డంటి న్నాపలుకింతతప్పక మదీయాజ్ఞన్ విడంజాల రి
ట్లుంటేనన్ ధరనవ్వునన్న యమజుం డయ్యర్జునుం జూచి కై
కొంటోప్పన్ సతిఁ దెచ్చు నీకనుటయున్ గోత్రారిజుం డిట్లనున్.

క॥ కొండికవారికిఁ బెద్దలు। టుండఁగ సతిఁ బెండ్లియాడు టుచితమె మీరే
కొం డిఁదటియనుమతమిది। యొండొకపలుకేల యనుచు నుండెడువేళన్.

ఉ॥ అండజరాజయాన వదనాబ్జముపైఁ గుచకుంభపాళిపైఁ
గండతలంబుపై నెడఁదకన్నులపైఁ గబరీభరంబుపైఁ
బాండుతనూజపంచక మపారకృపారస మానసంబు దృ
క్కాండము వంచెఁ గంజభవు కట్టడదప్పునె యెట్టివారికిన్.

సీ॥ అటుల చపలాక్షిపై మోహమైనగురికి। నేకమగు టెంచి మనమిందటిందుముఖి వ
రింత మిది వ్యాసునానతి యుంతెయనుచు। నన్నతమ్ములతో నాడునవసరమున.

క॥ ముసలాయుధకరుఁడును మరి। కిసలాయుధగురుఁడువచ్చి కృపఁగనిరి సమి
ద్వ్యసనాభ్యసనారిజన। శ్వసనగ్రసనద్విరసన సమభుజ యమజుల్.

సీ॥ కసిదె ఱింగించుకొని ధర్మతనయునకును। గుంతికిని మ్రొక్కి భీమఫల్గునులఁ గౌఁగి
లించిమాద్రికొమాళ్ళ దీవించియున్న। రామకృష్ణులతో ధర్మరాజుపలికె.

క. కుశలమా మీకు బాడబగూఢవేష। ఘోషణాలంకృతుల మమ్ముఁ బాండవేయు
లగుట యేరీతిఁ దెలిసితి రన్న నగుచు। ధర్మసూతికి నందనందనుఁడు పలికె.

చ. క్షత్రియ తేజము ల్దెలియఁజాలరె ధీనిధులైనవారు భ
స్మిత్రిదశాకృతుల్ గుఱుతె మీగుఱుతేయు లెటు తెల్పఁజాలెడిన్
ధాత్రిఁ బ్రధూమరేఖలు ధనంజయుఁ జూపవె యీధనంజయు
క్షాత్రమె బైలుచేసెననఁగా యమసూనుఁడు హర్షితాత్ముఁడై.

మ. కరటిం గాంచిన తండ్రిపీవ ధృవు దక్షారామితక్షీణున
ష్కుసుఁగాఁ బట్టముగట్టినట్టి యజహాత్కారుణ్య పాథోధి వీ
వరిపూర్విన్నరణార్థికిచ్చు దొరవీవా నాఁటికిన్ నేఁడు నిన్
గరుడస్యందను నందనందను ఘనుం గంటింగదా మాధవా.

క. ద్వారక యెక్కడ ప్రసవము। యీ రెక్కడ యీరిలోన నొకకడఁ గుం
కారాగారం బెక్కడ। యీరరుదెంచుటకు భాగ్యమేమందు హరీ.

సీ. కడుఁజిక్కి యెక్కఁడెక్కడమొ ఆ పెట్టునోయని యక్కడిదెకదా హాళి నీకు
పట్టి యెన్నఁడు బంటుఁగట్టి కొట్టించునోయని యక్కడిదెకదా కనికరంబు
రిప్పుఁడైనను విపత్తులెప్పు డడ్డపడునో కోయని యక్కడిదెకదా యాదరంబు
తలిదండ్రి ప్రాపువో దాసుఁడెంత దలునో యని యక్కడిదెకదా యమితకరుణ
తనుల తాయాసమెంచెదో తనవు దాఁచు
కొనెదో యీగికిఁ గొంకెదో కొసరసెడనో
కొలుపఁగొలిచిన మది నమ్ముకొన్న నిన్నె
యన్యులఁదలఁతురే రక్ష కంబుజాక్ష.

క. మాతండ్రి గుఱుతెఱుంగుదు। మాతల్లి పితండ్రివైన మాధవమాకున్
భ్రాతవు నేతవు హితసం। ధాతవు గద యాదవాభ్యుదయకర హృదయా.

వ. అని యని వారితో దితఖనిరాయె కని యాతండు కొనియాడిన.

గీ. లక్కఱులు చెంత నొక్కింత మొక్కవోక। పెక్కసపుఁ గౌరవుల నెల్ల లెక్కగొనక
కన్యఁగై కొంటి రిఁక మేలుగలుగు ననుచు। నతని నూరార్చి సబలుఁడై యరిగె శౌరి.

ఉ. అత్తఱి నందనుం బిలిచి యాద్రుపదుండు కుమారిఁ గొన్నవాఁ
డెంతటివాఁడొ పేరు కుల మెయ్యది యేనెలవెద్ది యొక్కొ యా
వింతయుఁ గాంచి రమ్మనుచు వెంటనె పంపినఁ గుంభకారగే
హాంతముఁ జేరి వేఁ దెలిసి యాతఁడు గ్రమ్మఱి తండ్రికిట్లనున్.

శా॥ వార్తయ్యెద్దఱుఁ గృష్ణఁగూడి ఘటకృద్వాసాప్తులై యొక్క వృ
ద్ధాగత్నంబునకుం బ్రణామమిడి రంతన్ భూసురశ్రేణికిన్
గోరాంతగుండనుపం జతుర్ద్విజులు భైక్షంబెత్తితే నేడ్గుఁడన్
దారెల్లన్ భుజియించి కూర్కిరచటన్ దర్భాజినాస్త్రాంతులై.

క॥ గోత్రామరులో క్షత్రియపుత్రులో కావలయు నల్ల భూసురవేషుల్
ధాత్రీశ యితరజాతి చరిత్రులుగా రుక్తిరూపరేఖలు చూడన్.

సీ॥ ఇప్పురారాజనారీతమెచ్చని మచ్చెకంటికి కాబిత్యాలవంటకంబు
పళ్ళెరంబిడులోనై పాకుపత్యము చేయు కలికికాంచుండటే కడలుకుడుపు
చెంగల్వవిరిశయ్య నంగమొత్తుటకుల్కు బిబ్బోకరాశి కాదబ్బపాన్పు
మణులయొడ్డాణం బమర్చిన బరువెన్ను కన్నెకాయార్వుఱ కాళ్ళమోపు
బావురే విధియంచేయుపడని కాపురము విలోకించి పాంచాలిప్రాపుగాంచి
సంచలించెను మామకస్వాంతవీధి। చెలువభాగ్యంబు దేవరచిత్తమధిప.

శా॥ అంచుంబల్కఁ బురోహితుంబిలిచి జాత్యాకుల్ విచారించి ర
మ్మంచుంబల్కిన ధర్మజుంగని యతం డాశ్చర్యచర్యల్ తనీ
యాంచద్రూప మెఱింగివచ్చి ద్రుపదక్ష్మాధ్యక్షుతోఁ జెప్పినన్
జంచద్ఘోటు రథంబు తేర్పఱచి ధృష్టద్యుమ్నుఁ దోడ్తెమ్మనన్.

ఉ॥ ఆతఁడు తీవ్రయత్నమున నచ్చటికేగి పరేతరాట్తనూ
జాతుఁ గాంచి యానృపుఁడొసంగు సపర్యలకుబ్బి పార్షద
క్ష్మాతలనేత రమ్మనిన చందముఁ జెప్పిన మాతృభామినీ
భ్రాతృపరీతుఁడై నగరిపజ్జకు వచ్చె రథాధిరూఢుఁడై.

మ॥ అలఘుప్రాస శరాసధారుల యుగవ్యాయామ బాహాయుగా
ర్గళులన్ లోహకవాటగాఢతర వక్షఃపీఠవైశాల్య ని
ర్మలరేఖాఘనులన్ ఘనాంగ సుషమామాహాత్మ్యాంచులం బాండవే
యులఁ బాంచాలుఁడు చూచి బాహుజులెయంచూహించె నేతేరఁగన్.

చనుదెంచి యిటులు కుంతీతనయులు తనయొద్ద రాజతనుజోచిత పీ
ఠిని నిశ్శంకతఁ గూర్చుండిన వారికి ద్రుపదుఁడిట్లనియెఁ బ్రియమెసఁగన్.

ా॥ అయ్యా మీరలు బాడబాగ్రణులొ బాహాజన్ములో ద్రౌపదిన్
దియ్యంబొడి వరింపఁగా వసుధకేతేఁజూచు నాదిత్యులో
మీయూరుం గులగోత్రముల్ తెలియ కీమీనాక్షి నుద్వాహమేఁ
జేయంజాలనటన్నఁ బాండుతనయ జ్యేష్ఠుండు తానిట్లనున్.

ఇయ్యమ కుంతి ధర్మజుఁడనే నితఁడగ్ని సుహృత్తనూభవుం
డియ్యన యింద్రసూనుఁ డలయుద్ధుఁడు మాద్రికొమాళ్ళు మున్నమా
యయ్యను పాండురాజనఁగ నారసినాఁడవె యిప్పిమాకతల్
నియ్యములియ్యకున్నా పనిలేదొ తలంపుఁడుమాటలేటికిన్.

అనిపలికినఁ జెవులకు సుధ। గని చినికిన యట్టులైనఁ గాంపిల్యవిభుం
డనుమోదలహరి విహరిం। చెను హరిహరియనుచు వారిసేమము గనుచున్.

అక్కయిబుదక్క నొక్కరుఁ। జిక్కక యిక్కుంతితోడఁ జేరితి రేటులీ
దిక్కనకని ధర్మజుచే। నక్కథవిని నిందచేసె నక్కురురాజున్.

ఉపాదనతఁడు సైరిభ। వాజి వజీరుని తనూజునగ్నిత్ర తేజున్
బూజించి కొన్నినాళ్ళకు। రాజన్యులు కొలువ ధర్మరాజునకనియెన్.

శ్రీఖండశైలనందనుఁడి। రేఖాఖనికన్యకాబ్జ రేఖానిటలా
రేఖాశిఖామణికిఁ బతి। యైయుక్తేదంబుడఁచె మోదమలరియెపొగడన్.

[illegible] చామరము। స్వయంవరానులబ్ధలబ్ధవర్ణవర్ణనీయ ను
త్రిప్రియాత్మజాత నర్జునుండు పెండ్లియాడినాఁడనన్
వయోధికుండనేను వాయునందనుండటుంచఁగా
నయుక్తమింద్రభూవివాహమంచుధర్మరాజనన్.

తన ద్రుపదుండగ్రజులు మీరలైనఁ బెండ్లి
యాడుఁడన నేవరమును గల్యాణమౌను
నత్తలోదరి మాతృవాక్యంబు కులగు
రూక్తియును నిట్టిది దెమాకు నుచితమనిన.

బహుభార్యలొక్కరునికి। న్సహజంబగుఁ బెక్కుమగలు [illegible]
విహితంబగునా యదియే। మహిలో లేదనుచు ద్రుపదమహి[illegible]

పరికి లౌకిక వైదిక ప్రకట ధర్మ। తత్వవిదుఁడవు ధర్మ[illegible]
నీనుడువుతప్పదెల్లి యీవేనుఁగుంతి। యును విచారింతమని [illegible]

ప్రొద్దుచున్నకొమార్తె పురిటింటి పసిబిడ్డ భరతాన్వయప్ర[illegible]
పాఁగబ్బపుంబల్కుబడి చిక్కుదీర్పరిగాదుడావిపురాణ[illegible]
రాచబాపన చివ్వరవ్వముమ్మనుమండు శుకయోగి వర[illegible]
తొలుకాలు మొగులు క్రొందళుకు మేనిమిటారి యటిపిసెంగ[illegible]
కేలు కెందమ్మి దండంపుఁగోలవాఁడు
నమలకటిబద్ధపటుకృష్ణచర్మనిర్మ

లాంబర పరాయణుఁడు బాదరాయణుండు
కరుణఁజనుదెంచెఁ బాండవాగ్రజునికడకు.

గీ॥ ఇట్లుచనుదెంచు మునికెదురేగిమ్రొక్కి। ధర్మతనయాదులర్ఘ్యపాద్యంబులిచ్చి
రత్నపీఠిక నిలుపువారలను గుశల। మరసియున్నంత ద్రుపదుఁడిట్లనియెమునికి.

చ॥ పలుకుశిలాక్షరం బుచితభాషణుఁ డీయమనందనుండు నేఁ
డిలసతి నేవురుం బరిణయించెదమంచువచించె ముజ్జగం
బుల నడవళ్ళెఱుంగుదురు పోఁడలు మీరెటువంటివ ర్తనం
బిలఁ గలదేని తెల్పుఁడన నిట్లను ధర్మజుఁడండఱున్వినన్.

కం॥ నగవునకుంగలనైనం। దగులునె మామకరసజ్ఞఁదప్పంబలుకుల్
తగవిదిమాకేగురకుం। జిగురాకుంబోఁడిఁ బెండ్లిచేయుటయొప్పున్.

కం॥ మును గౌతమఋషికన్యక। తనను తపోగతివరించెఁ దగనేడ్గురన
ట్లొనె దాక్షాయణియను ముని। తనుభవతా భార్యయయ్యె దశపురుషులకున్.

కం॥ గురువులలో జనయిత్రియె। పరమంబగు గురువు జననిభాషణమె నిజం
బరయ వృథసేయరాదన। ననవరునకు ననియె ద్రుపదనందనుఁడంతన్.

శా॥ సత్యముగాఁగ ధర్మమువిచారముచేయ నశక్యమేరికిన్
నిత్యవిధిజ్ఞుఁడార్యగణనీయుఁడవుగానఁ ద్రిలోకవంద్యుఁడీ
సాత్యవతేయుఁడీయన వచస్స్థితివంక శుభంబటన్ననా
ప్రత్యవతంస మాద్రుపదగాణ్మణి కిట్లను నప్పుడొప్పగన్.

ఉ॥ కుంతియు నేలతప్పఁబలుకున్ యమనందనువాక్యమేల యొ
క్కింతయుఁజుల్కనౌ జగతి నిద్దఱిసుద్దియు దేవతావరం
బింతెకుమారి నేవురకు నిమ్ముదిదైవకృతంబటంచునే
కాంతగృహంబుచేరి యితిహాసము చెప్పఁదొడంగె న త్తఱిన్.

గీ॥ తొల్లి నాలాయనియనంగ దొరయునింద్ర। సేనసతియస్థిచర్మావశిష్టకష్ట
తనునిఁబతిఁగుష్ఠరోగి మౌద్గల్యువృద్ధుఁ। దగభజించుఁ దదుచ్ఛిష్టమొగిభుజించు.

గీ॥ అంతనొకనాఁడు నిర్మలస్వాంతమౌని। మౌళిభుజియింపఁ బాత్రలో వ్రేలుదునిసి
పడినమది నీసడించక కడకుఁదిగిచి। వైచి భుజియించె నప్పతివ్రతలతల్లి.

కం॥ భుజియింపఁగఁ గనుఁగొని ముని। నిజభక్తికిమెచ్చి యెద్దినీకిష్టంబో
గజగామినియిచ్చెదఁగొ।మ్మ జగమ్ము నుతింపనన్నమద్దియపలికెన్.

గీ॥ నాథ నీయందు భోగేచ్ఛ నాకుఁగలదు । మోహరూపాకృతులు సూప కిక్షుచాప
రూపసంపద సొంపుదారొక్కనఁగఁ గోర్కి। దీర్పుకందర్పకేళి నీనేర్పుకలిమి.

మ॥ పరమానందకరంబధః కృతపరబ్రహ్మాం బసారీకృతా
జరస్రవాట్పద మాహృతద్రవిణ చంచల్లాభలోభంబు శం
కరవాక్యాన్వము సర్వసమ్మతమనేకప్రాపితానీకమా
సురతం బెవ్వరికెట్టిఁ జేయదిదియే సుమిస్రష్టమాత్మేశ్వరా.

క॥ హృదయేశునిండు కౌఁగిట। వదలని మదవతికివయసు వ్రాలమరతిరా
హిత్యాదనంబులేని ముదితయ। ముదియుటయెంతయ్య సకలమునికులతిలకా.

ఉ॥ సిద్ధరిచేత సేతయిడుగళ్ళ నఖాంకము నాభినామముక్
సిద్ధప్రమోవి కెంపు జిగినిచ్చలపుం గుతికంటు కెంపుసాం
పద్దనుచూచి చొక్క ముకురాననభాగ్యమె భాగ్యమొక్కెడన్
సుద్దియపాన్పుపై నవలి మోమిడి త్రెళ్ళుట లేటిభాగ్యముల్.

క॥ అనవనిముని నాలాయని। కనువగునని యేనురూపులంది సహస్రాం
శుని తేరుపయింజనిచని। వినువాఁకం గ్రుంకి మేరువిహరణరతుఁడై.

సీ॥ ఒకనాఁడు క్రీడించు శకునేడుదిత చారుతరసుమేరున మేరు తరుతటముల
నొకప్రొద్దు రతిసల్పు సకలద్రుమచ్ఛాయ మలయాద్రి వలయాద్రి మహితగుహల
నొకవేళవిహరించు సికతాలయోత్తాల హిమశైల సుమసాలసముదయముల
నొకప్రొఁటసుఖియించు శుకఘోటబలచూతకులపీత కలధౌత కుధరతటుల
నటులతర గంధమందరాచల పటీర।
కుటజ విటపిచ్ఛటాకుంజ కుటిలనిటుల
జటిలనిటిలాంబకుఁడు నటత్కుటిల చికుర
ముకురముఖిఁగామ సంగ్రామమునఁ గరంచె.

గీ॥ గహనబహుమహీధర గుహాకటకతటుల। నిటులమౌద్గల్యమౌని యయ్యింద్రసేనఁ
గూడికొని పెక్కువేలేండ్లు క్రీడసలిపి। యంతసంతుష్టుఁడగుచు బ్రహ్మత్వమొందె.

క॥ పతియేగినతతి గ్రాఁగిన। సతిరేఁగినవలపుతోడ జాతినప్రీడన్
బతియోగము రతిభోగము। హితరాగము లేనిదాని కిట్లనివగచున్.

శా॥ మౌద్గల్యానత వాలఖిల్యనుత నైర్మల్యా యహల్యాధరాం।
చద్గల్యాకృతి దానదక్షతరవాక్సత్యాంఘ్రి సేవారతా
త్వద్గాఢాపఘనోపగూహన కళాదర్పానుకూలన్ నిశా
షిద్గాంశూత్కరముద్గర ప్రహరణచ్ఛిన్నాంగఁ గావింతురే.

మ॥ పఠఁతింబాసిన వానిమోముఁగను నప్పాపాత్ముఁడు స్వేసవిన్
మిడిమధ్యాహ్నము పైనమైకదలువానినిన్విన్నమంచుండొక

ప్పుడు రామస్మరణంబు చేయనియసభ్యుండున్నచోనున్న య
జ్ఞుండుఁ గన్పడఁడాత్మదృష్టికనవా సన్మాని సంక్రందనా.

చ॥ చందురుఁడంత నీమొగము చందమువాఁడని లోకులాడుటల్
వింటనుగాని చూచుటయు లేదెటువంటిదొయాసమాని సం
క్రందన డెందమాపక మొకంబొకయించుకయెత్తి నేఁడురా
కేందునిఁ జూడఁగావలసె నెట్టిని కన్గొననున్నదాననో.

ఉ॥ వింతకవుంగిలింతల నవీన గళధ్వని యెచ్చరింతలన్
దంతనఖక్షతంబుల నితాంత కచాకచిపైరుచిన్ శచీ
కాంతవనీనిశాంత శశికాంత శిలాతల కంతుకేళిగ
ల్గింతలు గొల్పునాఁటితగులే మనసయ్యెడు నేమిసేయుదున్.

క॥ ఉపవనిమునివై శమివై। తపసివినై యునికెఁగనితో తాపసలోక
ద్విపమాయని కృపమాయని। జపిరాయని వెదకె మదనశరబాధితయై.

ఉ॥ ఇంచుకనీవువింటికుదయించఁగఁజేసి గుణంబుచేతఁ బా
టించిలకోరి వాసనగడించి పటూనికి తెక్కుచాలు గ
ల్గించితినం చయోసుదతికిన్ మదిలేని భయవ్యథల్ సమ
ర్పించెదు కన్నవారలకు రెండుదలంతురె భావసంభవా.

ఉ॥ కేవలనిష్ఠురప్రథన కేళిమెయింబురుషాగ్రగణ్యులం
గావక నొంపఁగావలయుఁగాక యకారణవైర మబ్జరే
ఖావరకంఠులన్ దలిరుఁగత్తులఁ గుత్తుకఁగోసి నెత్తురుల్
దాగెడువాఁడవీవు నొకరట్టడిబంటవె సూనసాయకా.

క॥ గాంగేయాంగులవిలువీఁ। కంగొని తెరవాటు గొట్టఁగాఁ గఁదనేఁడో
యఁగభవభువనమున నొక। భంగిఁ దొరవై తిరీవు ప్రద్యుమ్నుఁడవై.

క॥ ఉడుపతి హిమఘృణిచేబలెఁ। దడిపొత్తన్ గొంతుగోయు తగవెటిఁగితివో
కడుమెత్తని తలిరాకులఁ। బడఁతులమెడగోసెదీవు బాపురె మదనా.

క॥ రూపైతివెటులనోయి ని।శాపతి దోషాకరుఁడవు జైవాతృకతన్
బాపీఁ రాయువను నా। లాపమ్ములు నిజములయ్యె లలనామణికిన్.

క॥ సోముఁడనంధకవైరి న।హా మృగలాంఛనుఁడననియు నంభోజముఖీ
స్తోమము పైబయకాలో। ద్దామత గనిపించెదీవు ధవళమయూఖా.

గీ॥ విషముగ్రక్కంగఁ జూచెదవేసశిఖి। నీభుజంగుండనంచునో నీరజారి
యైనహరివాదుగాక నీయాటలీడ। నగునె యండజరాజ యానాంగణమున.

గీ॥ కేటికిం దాఁచుకొనవొ ము।న్నీట నుడయోడలేదొ నిను ద్విజరాజం
జేసెకిఁ బలుకఁగ గోకా। ఖేటక పాటవ కిరాటకేసరివి శశీ.

శా॥ సాయంసంధ్యకు రాహొకప్పుడది నష్టంబైన మధ్యాహ్న సం
ధ్యాయోగం బొకయింత లేదెకద ప్రాతస్సంధ్యకుఁ సింధువుఁ
డాయంబోయి మునింగి బైటఁ గనుపట్టంగాన మేమీ తమీ
శాయూష న్నియమంబులేమి ద్విజరాజత్వంబు నీకర్హమే.

సీ॥ కామికల్యాణహరుఁడు చక్రద్విజాప। హరుఁడు గురుతల్పగుఁడు సురాహారకర్త
మధుసీతానుగుఁడని నిన్ను మనుజు లాడి।కొనరె పంచమహాపాతకుఁడవు చంద్ర.

శా॥ గాటంపుం జనుదోయి నాభికుహరీ క్రమోరువుల్ నీకయో
పాటీరాగమొ పంకజాకరమొ రంభా కేళి కాంతారమో
తాటంకి న్యభిరామ గాత్రములపై ధాటీసమాటీకముల్
పాటింపందగవాసె మందపవనా పాటల్యటుజ్జీవనా.

ఉత్సాహ॥ కోకనద మృగీలలామ కోటికాసమీరమా
ప్రేమ మడఁచనిమ్ము కలువతేనిబాసమీరమా
నీకుఁ గొమ్మయంగమింతె నిత్యవాస మీరమా
మాకు విన్నవించనేల మలయగిరి సమీరమా.

వ॥ అనుచు రతిభోగములఁ దృప్తిగనక తన శ।రీరమంతట రోసి పరిత్యజించి
కాశీరాజను ఋషికిఁ జక్కఁగ జనించి। పెక్కువర్షంబు లయ్యెంటఁ బెరుగుచుండి.

ఉ॥ చక్కఁదనంబురోసి వనిచక్కటికిం జని కంజపత్ర యా
రిక్కలరాయనిం దలధరించిన వేల్పుగుఱించి నిష్ఠ పెం
పెక్కఁ దపంబుచేయ యమహోతి మదాప్త సురేశ్వరాశ్వినుల్
చొక్కి నిజాంశజప్రమద సుమ్మనిరంత భవాంతరాప్తికిఁ.

వ॥ ఒకకాలంబు జటానిలాశనముచే నొండొక్కకాలంబు దా
నాక పాదాంబురుహంబు నిల్కడలతో నొక్కొక్కకాలంబు పం
చకృశాన్వంతర భాగసంస్థితులతోఁ జంద్రాననానవాళి మా
ర్తిక మత్యుగ్ర తపంబుచేసె జనతాకీర్తుల్ ప్రవర్తిల్లఁగఁ.

సీ॥ కేరాచ గేడంగి రేకుక్రొవ్వెదత్రోడ పెట్టుకన్ జేగురు బొట్టుతోడ
రవణంపు కెమ్ముమ త్రైపుకంటుసగితోడ మెడకప్పుకస్తూరి బెడఁగుతోడ
తియ్యవిల్ దొర బూది తెలిగందపొడితోడ గాడ్పుఁదిండి పసిండికడెముతోడ
పులితోలు చిఱుతపప్పళి పచ్చడముతోడ మొనపుక్కడాకాలి మువ్వతోడ

కక్షపాలికతోడ మహాత్మకోరు। రూక్షతాదీక్షతోడఁ బద్మాక్షితోడ
వీక్షణీయుఁడగుచు నిటలాక్షుఁడబల। కక్షయక్షమకపుడు ప్రత్యక్షమయ్యె.

క॥ ఇటులు ప్రసన్నుండై ధూ। ర్జటి వేఁడుము వరమటన్న సతిపతిదానం
బిటు ఘటియింపుమటంచుం। బటువాచాప్రౌఢి నేనుమాఱులు పలికెన్.

క॥ పలికిన కలికిం గనుఁగొని। యళికాంబకుఁ డిట్టులనియె నైదుగురం భ
ర్తల వరియించెదు నిజమో। జలజాక్షి యింక నొక్కజన్మమునందున్.

వ॥ అనిన విని వినతయై వనిత యవనీతలంబున నొక్కసతికిఁ బెక్కండ్రు మగలగు
యనుచితం బగుంగావున నే నొల్లనన నల్లన గిరిజావల్లభుం డిట్లనియె నావచ
బున నేవురు పురుషులందు ధర్మ మెడయకుండునట్లుగా వరంబిచ్చితి మెచ్చితిన
సన్నుతాంగి యంగీకరించి యేవుర వరులందుఁ బ్రత్యేక రత్యనుభవంబును గామ
విభవంబును బతిశుశ్రూషా మనీషా విశేష కామభోగేచ్ఛా సౌభాగ్య భాగ్యంబును
బ్రసాదింప వలయునన దానికోరినవరంబిచ్చి గంగాతరంగిణీ తీరంబుననున్న యా
ఖండలు నాయండకుం దోడ్కొనిరమ్మనిన నక్కోమలి యట్లుకాకయని కోకిలవాణి
పినాకపాణికిం బ్రణమిల్లి యాక్షణంబ చని సహస్రాక్షుం గంగాక్షోణిం బరికించు
చుండె నట దండధరుం డనిమిషారణ్యంబున సత్త్రయాగంబు గావించుటం జేసి
మానవులు సుఖజీవులైన మహిమకు సహింపక శతముఖముఖ సంఘంబు చతుర్ముఖ
సమ్ముఖంబునకుం జని దేవామర్త్యు లమర్త్యులయిన మాకును వారికి నంతరం బెద్ది
యని తహతహపడిన దేవతలకుఁ బితామహుం డిట్లనియె జముని తేజంబును మీ
తేజంబునుం జేరి యేవురురాజులై జనించి వారయ్యంతకుచేతకు హేతువగుదురనిన
బురుహూత సహితంబుగా బృందారకబృందంబు మందాకినీతీరంబు చేరునప్పుడు
తత్తటినీమధ్యంబున నొక్క యంబుమధ్యామణి మనస్తాపంబు నిలుపోప కయ్యవస
రంబున.

మ॥ కుధరానర్గళ వృష్టిపోలె వలిచన్నుబ్బన్ దృగంబుల్ వడన్
విధుబింబానన యేడ్చెఁ దత్తటవనీ వేల్లత్పయోజోల్లల
న్మధుపాన ప్రథమాన షట్చరణ నానారుత్క్రియా హంక్రియా
మధురేష్వాస గుణాంకగీతలహరీ మంద్రశ్రుతిప్రౌఢిమన్.

క॥ అన్నీలవేణి యేడ్చినఁ। గన్నీళ్ళన్నియును గనకకమలములయ్యెన్
దన్నులు తామరలుంబలె। నున్నవనం గూడు పెట్టు లున్నయ్యలకున్.

క॥ అచ్చెలికన్నీళ్ళు సువ। ర్ణోచ్చ సరోజోచ్చయంబు లుదయించుటకున్
విచ్చలవిడి నచ్చెరువడి। యచ్చేడియఁగని యియచ్చురాధిపుఁ డనియెన్.

తృతీయాశ్వాసము.

క॥ శ్రీలాలా యేలాయేశ్వర! లీలాగున వచ్చు శేమి యెవ్వాతె వనది
క్రాలక నాతెఱఁ గెఱుఁగం! జాలిన నాకెంతు నింతఁజను దెమ్మనియెన్.

వ॥ ఇట్లు రమ్మనన సమ్ముఖుండు మగువ పిలుందన చనిచని.

ఉ॥ సుందరఱఁగాంచె ద్విగ్రమణముఖ్యుఁడు వారుణవేషభూషణున్
సుందరకంధరా కనకమందిర మధ్యవితర్ద్య మంద పా
రందర నీలకందర ధురంధర సింధురవైరి పీఠ వా
సేందుకళాకలాపు హృదయేశ్వరితోడను నెత్తమాడఁగన్.

క॥ కాంచివరుణుండు కాఁగఁద! లంచి పలికె వజ్రి నాబలంబెఱిఁగియు నీ
కాంచన పీఠికపై వ! స్త్రించి చలించవు నమస్కరించ వయారే.

ఉ॥ కన్నులువేయి చేయిగురుకైదువు వజ్రము రాజ్యమంటిమా
యన్నిటికెక్కుడక్కజపు టాజియుఁ గొండలతోడి దీగియున్
మున్నె సుపర్వశాఖి గజముంజవుదంతి సురల్ భటాలి నా
కన్నఁగలాఁడె యెక్కుఁడు మహాత్ముఁడహంకృతి నీకు నర్హమే.

మ॥ అనినన్ రుద్రుఁడు రౌద్రవీక్షిత సహస్రాక్షుఁ స్మరీక్షించి యొ
య్యన నెయ్యంబున నెత్తమాడఁగ మదీయ క్రీడవారించె నీ
తనినోయుగ్మలి పట్టితెమ్మనినఁ దత్కన్యా కరస్పర్శనం
బున ధాత్రింబడి చేష్టదక్కినను శంభుం డింద్రుతో నిట్లనున్.

వ॥ అఖండలా యఖండ లాఘవాలాపంబులం గోపంబుపుట్టించితి దిట్టవేని గట్టితనం
బేర్పడ నిప్పర్వతశిఖరంబుఁ జెరుకుమన్న మొదటియెలుకు నానతిం దా నతిత్వరిత
గతి శిఖరంబంటి మార్తాండ చండకిరణంబులు రెండువిధంబులై యుండుటంజేసి
యాత్మసమానుల నలువురంజూచి యేలాకో యిట్లేను నేనువిధంబులయితినం
చు నచ్చెరుపడియున్న వియచ్చరవరులంగాంచి పంచముఖుండు మనుజయోనిం బుట్టుం
డనిపంచె వారును వైవస్వతశ్వసన పాకశాసనాశ్వినులు తమకు నాధారవర్తులుగా
ధర్మజ భీమార్జున నకులసహదేవులనఁ బుట్టిరి మఱియుఁ జతుర్ముఖ ప్రార్థితుండైన
యచ్యుతు సితాసిత కచద్వయంబులు బలభద్రకృష్ణులై దేవతాహితార్థంబుద్భవించిరి
వారికి వాసుదేవుండు సహాయుండయ్యె నయ్యింద్రులకు నేకపత్నిగాఁ దపంబాచ
రించి శ్రీమూర్తియైన పాంచాలి హోమకుండంబునం బుట్టెనని చెప్పి నమ్మవేని
యిప్పుణ్యుల పూర్వకాయంబులు చూడుమని ముని దివ్యదృష్టి యిచ్చి చూపిన రమ
ణీయమణికుండల గండమండల నకాళితటఘటిత హాటక మకుటహరిదశ్వవైశ్వా
నర వర్ణవర్ణనీయ దేహుల నాజానుబాహుల ధీరుల నేవురను వారికిఁదగిన సౌంద

ర్య ధుర్యంబును నపూర్వతపంబు చేసిన యక్కన్య పూర్వదేహంబునం జూచి
యద్భుతం బందియున్న యన్నరపతింగూర్చి యిట్టివిశేషంబులు తొల్లియుం గల్గు
దైవాభీప్సితం బిది పాండవుల కేవురకుం బాణిగ్రహణంబు చేయింపుమని యెఱుఁగ
బఱిచి యుధిష్ఠిరసమీపంబునకు వచ్చి కృష్ణద్వైపాయనుం డిట్లనియె.

క॥ లోకోత్తరదినమిది రజనీకాంతుఁడు నేఁడు రోహిణీయుక్తుండై
మీ కనుకూలత నున్నాఁ। డాకన్యక వరుసఁ బెండ్లియాడుఁడు మీరల్.

క॥ అని యానతిచ్చి చనియెన్। మునిమౌళి పృథావధూతనూజ మనోజుల్
పనిఁబూనిరి పాంచాలీ। వనజాయతలోచనా వివాహోత్సుకులై.

శా॥ కావేరీ లహరీపరీత హిమరుక్కాసారవా సాదరా
సావేరీ ముఖరాగ భాగ్ద్రుహిణ భూసంగీత భంగీగతా
కావేరీప్సిత పల్లవీసదృశ రంగద్వల్లవీ వల్లభా
భావేరీ భవదోంక్రియామయ సమభ్యంచ ద్విమానాంతరా.

క॥ సత్త్రీకృత పత్రీశ్వర। సుత్త్రీకృత జలధిదర్శ శోధకశయ్యా
సుప్తా సప్తప్రాకా। రాప్తాలయ హస్తకేసల యస్థితమలయా.

భుజంగప్రయాతము॥ తృణావర్తహారీ నదీభూవిహారీ
ఘృణావర్తనాప్తా శమీశానగోప్తా
ఫణానర్తనాల్పా శ్యభాషాగ్రతల్పా
ప్రణావర్త దాసాధిపధ్వాంతవాసా.

గద్య॥ ఇది శ్రీమద్రామభద్ర భజనముద్ర కవిపట్టభద్ర కాద్రవేయాధిప వరసమా
గత సరససారస్వతలహరీపరిపాక కాకమాని ప్రబోధబుధకవి సార్వభౌమ
పౌత్ర రామలింగ భట్టపుత్ర కౌండిన్యగోత్ర భాగధేయమూర్తి ప్రణీతంబైన
పాంచాలీపరిణయంబను మహాప్రబంధంబునందుఁ దృతీయాశ్వాసము.

పాంచాలీపరిణయము.

చతుర్థాశ్వాసము.

క. శ్రీరంగనిలయపాణి మ। ణీరంగద్వలయ విశిఖనికృత్తోదన్వ
త్తారంగ విలయగుణ నట। నారంగన్మలయ సహ్యనగజానిలయా.

వ. అవధరింపుము జనమేజయునకు వైశంపాయనుండిట్లనియె.

క. ఘనఫణిమణితోరణ ఘృణి। కనకాంబర కాయమానగణపత్త్రములన్
మనుపంక్తి పురముగాదిది। యనిపించినపార్షదాలయము గనిపించెన్.

ఉ. చిగురుల తోరణంబులును జీలుగుంబువ్వు లనంటికంబముల్
పగడపుంగుచ్చు లద్దములు బంగరువ్రాంతదుకూలజాలముల్
మొగలిరెవిరుల్ సరుల్ సవరముల్ ధ్వజముల్ గజనిమ్మపండ్లు సొ
రుగ నగరీగృహంబు లడరున్ రథముల్ కయిసేయుకైవడిన్.

ఉ. మేరులశిరులాకురుంజు మీఁదలఁ జెక్కిన చెక్కియంబులా
గారుడరత్నతోరణ ధగద్ధగలా తెలిగచ్చుమచ్చులా
బేరిమిటారి కత్తియలు పెట్టిన ముత్తెపు ముగ్గుసిగ్గులా
యారతినాతివ్రాంత పనులంగడి ముంగిళులాపురంబునన్.

క. పట్టుంజల్లియు సవరము। కట్టూశిమెఱుంగు ముత్తికపుంతోరణము
ప్పట్టునఁ జెలిపట్టము మే। ల్కట్టూకటిం బట్టణమునఁ గనమెట్టె మెఱసెన్.

క. చెంగావి కట్టుగట్టని। ముంగిలి ముత్తెంపు ముగ్గుముంపనికరముల్
బంగరు చిత్తరువెత్తని। యంగణముంగాన మెంచ నప్పురమందున్.

సీ. గ్రామణి ఘటమాన కటకాయమానంబు దర్వీముఖాకృతి త్రస్త వృత్తిన
భిత్తికాలంక్రియా భృత్యభృన్నిశ్రేణి భర్త్రీకాజన గళత్పాంసుకాగ
నటనారజిక వధూనతినందదధికారి యార్తనిస్వనమాంసలాజ నినాద
ఘోషవద్గోధూమ మాషఘరట్టంబు బహులశర్కర తైలపక్వసునని
ఘస్రఘటికాఘటీతటి ఘటితరజని। లేఖన పురోహితాహ్వాన లిఖిత గా
ధావనాయాత యాతవదత్పదాతి। పెల్లుపొదచెల్లునప్పు డప్పురినిలయ

క. అంతటన్నృపుఁ డంతఃపుర। కాంతలఁ గుంకుమహిమాంబు కస్తూరికలన్
వింతగ నలుంగులిడుఁడని। కుంతీనందనులఁ బెండ్లికొడుకులఁ జేసెన్.

ఉ. జోడుగఁగూడి ప్రోడగమి చూక్కిపడన్ ధవళంబు పైరవిం

బాడిని బాడిరిద్దఱుజపా కుసుమాధర లాధరాధినా
థోదుకళత్రనేత్ర యుగళోత్పలముల్వికసిల్ల వల్లకే
గాడవరాళిపైరి కలకంఠగళోద్య దసర్గళధ్వనిన్.

మ॥ అలరుంబోఁడులుగూడి ధర్మజునకేవజ్జేన్మహాజాణవే
తలయంటం దగుదీవు భీమునితలం బ్రైలంబిడన్నీవు పా
టలగంధియిటురమ్ము క్రీడిశిరసంటన్ మీరు మాద్రీకుమా
రుల కభ్యంగముసేయుఁడంచు కయినేర్పుల్చూపి రేర్పాటుగన్.

మ॥ అలకల్విప్పి చిటుక్కునం గొసరుడాయంగుక్కినంతం దలన్
గలయన్నూనియ వెట్టుటల్ వలయ నిక్వాణంబు రానంటుటల్
సొలయన్ దువ్వుటలుండఁగా నడుమనాసుఖాగ్రికర స్పర్శమే
కళయంటెండలయంటుటింతయు నెఱుంగంజాల రప్పాండవుల్.

చ॥ అటుకలివెట్టె నొక్క కుటిలాలక నీలకచావతంసకం
బటుకలితాంబువుల్ మణిమయుంబగుతంబుగ వంచెనొర్తు దు
ప్పటమొక హాటకాంగి నునువాటుపుఁ జెన్నెరులంటఁజుట్టె నం
తటఁ దడియొత్తె నొర్తు వనితామణియున్ శిఖపైచెపైఖరిన్.

క॥ వడివేఱువేఱ శిరసులు। గడిగి బెడంగయిరికుంతికాంచిన కొడుకుల్
వెడవింటి జోమమెరవడిఁ । గడిగిన నారాచపంచకంబోయనఁగన్.

సీ॥ అరచుట్టు పైఁగట్టు నపరంజిరెట్టొంపు నునుకట్టుఁగనివెన్నుఁడనుకరింప
తీర్థైన నెలవంకతిరుమణి హిమఘృణిచూడి యమ్మక్కని చొక్కిపడఁగ
సిగమీఁది విరవాది చేర్చుక్కపసగాంచి మరివసంతుఁడు కొంతమనులుకొనఁగ
సొమ్ముల యమరికల్ సారివీక్షించి కలవానిసుతుఁడింత కన్నుబ్రేయ
పాంచజన్య భుజపాణి పంచకంబు । త్యాగరేఖరుపంచకం బసమబాణ
బాణపంచక మన్నిద్ర భద్రవేది । పంచకరుచెంచెఁ బాండవపంచకంబు.

వ॥ ఆసమయంబున.

చ॥ నిటలతటిన్ శుభాక్షతలు నిల్పుచుదీవనలిచ్చి యిమ్మహో
త్కటిలకచాశిరోమణికిఁ గొమ్మలు సంపెఁగ నూనెయంటరే
యటుకలిపెట్టరే జలకమార్చి వడిం దడియొత్తి చిక్కుదీ
ర్చుటలుఁ బసిండికుంచె నెరిసోగలుగన్నడ దిద్దరే నెరుల్.

ఉ॥ పాటలుపాడుచున్ గొనబు పాపటఁ దీటిబి కొప్పమర్చరే
పాటలగంధికిన్ నిటలపట్టికఁ గస్తురిబొట్టుఁబెట్టరే

కాటుకదీర్పరే యొరకగన్నుడఁ జెందురుకావిగట్టరే
గాటపు గబ్బిగుబ్బ చనుకట్టులఁ జేర్పరె హారవల్లరుల్.

సీ॥ బాగాయెఁగా కెంపు పాపటబొట్టుతోఁ గొనబుము త్తైపుఁగుచ్చు వనితనాసల
చెలువాయెఁగా జంట చెంగావిరవికతోఁ సరులిచ్చు మకరికాస్తనభరంబు
రంగాయెఁగా రత్నగశసతోఁ గావి చొక్కపుపావడమకూల కటితటంబు
నలువాయెఁగా రణన్మణినూపురములతో నపరంజి మట్టెలా ఘాంఘ్రియుగళి
యమ్మ యిమ్ముద్దుగుమ్మ కేసొమ్మొకింత। నెమ్మెయి నలంకరింపనీనిలువు నూపు
బంపినటువలెనున్నదీ పాండుసూను। పంచకము భాగ్యశాలార పడఁతులార.

మ॥ అను చోవృద్ధపురోహితుండొకఁడు డాయంబోయి మీపాటలం
దినెగుల్ దువ్వుచుఁ గొప్పుఁజెట్టుచుఁ దుదిస్పందించునీయంచు ము
ట్టసింగారము శేఁది లగ్నమిదిగో డాసెన్ మహోగ్రుండు రా
జునయో నిన్ను నెఱుంగరా కదలుఁడంచుం బండ్లుగీటెన్ వడిన్.

చ॥ బిసరుహలోచనామణిని బెండిలితిన్నియఁ జేర్పనప్పటిన్
ముసుఁగొనరించుఁడీ నొసలిముంజెఱఁగించుకవంచిపట్టుఁడీ
బిసబిసఁబోక యొయ్యనడపింపుఁడముంగు మెఱుంగుమెట్టికల్
మసలికనెక్కఁ డెచ్చరిక మచ్చికనిల్పుఁడు భద్రపీఠికన్.

గీ॥ వెలఁదికదలారతికి నెంతవేగిరంబు। క్రొత్తము త్తైంబుల నివాళి యెత్తరాదె
గౌరికల్యాణమునకేమి కంతుఁ గన్నతల్లి ధవళంబు పాడరాదాలతాంగి.

గీ॥ వెలఁదిపీడెంబు పసపెట్టవేళలేదె। ధవళమనుమన్న వదనాబ్జధవళమునను
నీవునీవంచు వంగమొగంబేలచూడ। సిగ్గుపడనేల మగవారి చెంతననుచు.

శా॥ నీకేవచ్చు సువాలయుంధవళ మింతీయల్లొనేరేళ్ళు గా
రీకల్యాణములంచు నింటికడ నేనీతిన్ విజృంభింతువే
వాకీవిచ్చటనంచు నిద్దఱుసతుల్ వాక్యోపవాక్యంబులన్
గాకై ముందలపట్లుకుం దొడఁగిరా కల్యాణవేదిస్థలిన్.

ఉ॥ అఘ్రుపలోచనల్ పలుకునప్పుడు విప్రులుహోమవేళ మీ
రొఘ్రులురండు తెండు సమిధోత్కరమీయవధాని బ్రహ్మయీ
యఘ్రుములోన యాపనసయన్న వశిష్ఠులుమీరు శ్రౌతమం
దఘ్రురెయంచుఁ బంచుకొనిరందఱు వేల్చుచు ద్రవ్యదక్షిణల్.

క॥ మిహిరాసిత గురుబుధకవి। మహికాంశుక రాహుకేతు మహిసుతులనుచున్
గ్రహియించెన్ ధనము నవ। గ్రహనెపమున విప్రరాజిరాజులచేతన్.

ఉ॥ మంగళసూత్రమంగ గరిమంగళలీలగను సర్వమంగళా
పాంగ నటద్ఘృణాఖనికి నంగనకుఁ గళసీమఁగట్టెరా
ట్పుంగవచక్రవర్తి విధుపూర్ణముఖీకుచకుంభ పాతశా
తాంగ భవానిభాని నఖరాంకురముల్ గిలిగింతగొల్పఁగన్.

మ॥ కులుకుందోరపు గబ్బిగుబ్బ చనుముక్కుల్ నిక్కి చొక్కం పుకం
చుళి నాక్కింతవకావకల్ గొలుప మించుల్ గ్రమ్మ దోర్మూల ని
ర్మలశోభల్ భుజభూషలం జికిలిదోమం బొల్చి నమత్పాంజలిం
దలఁబ్రాల్ వోసెఁ దలోదరీమణి పృథాతామ్రాధరాసూతికిన్.

గీ॥ ధన్యకన్యక ద్రుపదుండు ధారవోయ। ధర్మతనయుని వెనుక నాధౌమ్యుఁడంత
నింతిఁ బాణిగ్రహణము చేయించె నటుల। కడమ నల్గురిచే యథాక్రమముగాఁగ.

మ॥ ద్విపముల్ నూఱురథంబులట్లు హయముల్ వెయ్యేసి దాసీమణుల్
చపలాక్షుల్ పదివేవురుం గనకచంచన్మంచకాంచన మణీ
తపనీయాభరణంబులెన్నియయినన్ ద్రవ్యంబపారంబుగాఁ
గృప నొక్కొక్కరికగ్నిసాక్షిగ నొసంగెన్ మామ యల్లుండ్రకున్.

మ॥ ఘన పాకాన్నము గన్నవారలకిడన్ గన్నారె రూకన్న నా
కును బోకన్న నొకన్న మున్నిటులు గోకామ్మన్న చో టున్నదా
మన ద్రాక్షెన్న చెలంగెఁ గీర్తిలతికల్ పాకారి లోకంబు వెం
టనె ద్రాక్షెన్నయ మెప్పునంచు నరులాడం జొచ్చి రిచ్చాగతిన్.

గీ॥ నాగవల్లి మించె నానామనీషి పున్నాగ కేల్లి తేచ్ఛ బాగుదీర్చి
త్యాగమెల్లియనుచుఁ దక్కువారలొసంగు। నాగవల్లి మాత్రమే గణింప.

~~గీ॥ ఏగుఁబెండ్లి~~ నాఁడహీనకాహళ శంఖ। పటహవాద్యపద్యబాణవిద్య
భోరుకలఁగె భూనభోభాగమారేయి। పట్టపగలు చేసెఁ బంజులెల్ల.

ఉ॥ విందులకెల్ల నేఁడిచట విందనినన్ సచివుల్ పురోహితుల్
గొందఱు బజ్జిపచ్చడులు గూరలు చారులు పిండివంటలె
ల్లం దగఁదెచ్చిరైందవ శిలాకులతుందిల పాకమందిరా
ళింద బహిర్మహీ రచితలేఖ మణీఖచితాగ్రవేదికన్.

క॥ వంటయొకించుక చేయుండంటల్వెన్నారొ లేదొ యచటిసువారం
బింటికలకంతు లొకగడె। యంటనె కావించి రీశ్వరాయుతమునకున్.

మ॥ పిలువంబోయిన యంగజాలతరువుల్ బీరమ్ములున్ లొమ్ము కె
క్కుల పూఁతల్ గసివింత యొత్తుబురుసాకుళ్ళాయ లందంపుఁ జే

షలగంధం బిరచట్టుకుంకుములు కస్తూల్ హత్తి గేహాల్పభో
జ్యులైన యెమ్మెలభోజనంబులకు రాజుల్ వచ్చి రచ్చోటికిన్.

క॥ ఇంకన కరుదెంచిరి తల। కుందగు దేవతులు పట్టుకోకలు వెంటం
గొంపలుపిల్లలు జతగా। నాందోళికలంబులరోహితామాత్యవరుల్.

మ॥ బుధతల్ పెద్దలు వీజనంబులును జెంబుల్ గొప్ప దొప్పాకులున్
నిడియందంబులచొప్పయీనెలొకయింతే ప్రొద్దు పోకుండ నాఁ
గడు పీరల్వాలెఁ బెట్టరాదనుటలుం గన్పట్టఁగా నూరగా
మిడిబాపల్చనుదెంచరా ద్రుపదభూమీభర్త యిట్చేరఁగన్.

క॥ తెప్పలుగా దొప్పలుమరి। దొప్పలకుం దగినయాకు తుదినాకులకుం
జెప్పనగు పసిఁడిచెంబులు। నప్పార్థివుఁ డేర్పరించె నయ్యెడ నెడకున్.

క॥ కడలేనిపెసలు పెంతే। నిడివియు నగ్రముల తగులు నిగనిగలిగుచుం
గడిమి గల యనఁటియాకుల। యెడఁ జూచినఁ గడుపునిండదే భోక్తలకున్.

ఉ॥ ఇక్కడఁ గూడ చుండుటలకీరలె పెద్దలు లేచిరంపు మీ
రొక్కరు వంటశాలకపు యోగ్యముమీకది తేమకేమి యూ
ముక్కలి పీటమీదియది మూర్ఖుల చోటిటు మేలటంచు స
ద్వాక్కుల నక్కులాధికుల వైదికులందగుచోట నుంచినన్.

ఉ॥ వడ్డనఁజూపిరంత చెలువల్ తెలియోగిరమొల్పు పప్పు మెం
డొడ్డిన కూరగాయ ఘృతముక్కెర చక్కెర తేనెలడ్డువా
లిడ్డిన నానవాలు చలియించని తైరులు మోరుమేరుపై
గడ్డివలంబిరోయనఁగ గేస్తులకబ్బె సమస్తభాగ్యముల్.

క॥ చేతమెతుకంట కుండన్। శీతాభోగముల వారిచిన యోగిరమా
రా తుమ్మిపూల తెలుపా। హాతావియయారె వేఁడియని వేఁడిరొగిన్.

క॥ గేస్తులకుఁ బసిఁడిగిన్నెల। కస్తూరియనంగ నెంత కర్పూరంబే
శస్త్రమన వాసికెక్కిన। నిస్తులసద్యోఘృతంబు నెలఁతుకవంచెన్.

క॥ ధూర్తులు దిజ్మారీచమ। వార్తకమటంచు మరీచవర్ణన గనుచున్
గీర్తించిరి తొడిమగ్రథి। గ్వార్తాకమ వృంతకమని వంకాయఁదగన్.

గీ॥ ఉప్పుపులుసుఁబట్టి యొక్కింతమిరియంబు। ముట్టితిరుగఁబోఁత చుట్టినట్టి
సేతవేఁచినట్టి నిడుపుఁ గాకరకాయ। వరుసనిడియెనొక్క వంటలక్క.

క॥ ఉడికినపిమ్మట మిరియము। పొడి చెల్లముచల్లి యుద్దుపొడిరాలిచి నే
తిడి నెట్టిఁగ వేఁచిన వే। పుడుఁగంద మిళిందవేణి పొంటుగనిడియెన్.

క॥ ఇడఁదగిన పులుసుమిరియము। గుడుముంగల వేఁడివేఁడి గుమ్మడితునకల్
బెడిదంపురసము గూడఁగఁ బడఁతుక వడ్డించెనొకతె బడలిక దీఱన్.

క॥ ముట్టినదెముట్టి రుచియును। బట్టినదేపట్టి పుల్లవడక పడంతుల్
గట్టి మిటాయిలు బంగరు। చట్టులవడ్డింప రెట్టి జగజెట్టులనన్.

ఉ॥ ఎందఱు బోనకత్తెలు మహేందలచూపరు మందయాన లా
యందెల మ్రోఁతలానగవులా పిఱుఁదంటిన కీలుగంటు లా
కుందనపుం దనూలతల క్రొందళుకుం దొలుకారుమించు లా
యిందుకళాకలాపుఁ డొకయింతగనన్వడదాఁకి చొక్కఁడే.

శా॥ వక్కాణింపఁగరాని వీజనన భస్వత్కాచయంత్రాంబుభృ
ద్దిక్కోలద్ఘుట కోటి నింపుమణివేదీ వాలు కావాలతన్
మక్కాచెంబులఁ జల్లఁజేయ వడిగండ్లంబోలు సౌరభ్య స
మ్యక్కద్వీపవతీజలంబు జనమాహా యంచుఁ ద్రావెందమిన్.

గీ॥ ఓర్పుగలవారలామీఁద దర్పితారి। యోర్పుగలవారు రాజకందర్పులార
యోర్పు గావింపరాదె యీ యూర్పులకును । నేర్పుతోనంచుఁబంతులుతూర్పుప

సీ॥ అమృతోష్ణపక్వతావ్యక్తంబు భుక్తంబు గ్రామాంతరాపణాగతము ఘృతము
పవమానసఖముఖా పాకంబుశాకంబు లసదామ్లలవణనీరసము రసము
ప్రోద్ధూత శర్కరారూపంబు పూపంబు విగళితమాధుర్య నగరి సిగరి
యంబుగోఘస్య ఖిన్నంబు క్షీరాన్నంబు హతశుచి రుచిపాలు నానవాలు
చారులేకావు ఒజ్జిపచ్చళ్ళతీరు । పేరుకోకున్న యీతైరునీరుమోరు
లెటుల భుజియించెదరటంచుఁగృపదలిర్ప । ద్రుపద నృపదర్పకుండప్పుడు పచరిం

క॥ బుధులరుదా ద్రుపదాధిప। మధుర శరచ్చంద్రికా సమధిగతదీధి
త్యధరీకృత చణమాహింప । దధికలశోదధికిఁ గలశతనుభవులగుటల్.

క॥ వడపిండెయు మామెనమా। రెడుగాయయు నల్లమున్ మిరియపుగ్గాయల్
కడునుండఁగఁ దొక్కుడు మామిడి కాయయునూరుఁబిండ్లు మెచ్చిరలంతుల్.

క॥ అజ్జనములు లవణైలాం। చజ్జృంభము మిళితజంభ సంధిన్నగహ్వా
త్వజ్జాంభము గుంభిత రం। గజ్జంభము నీరుమజ్జిగం గొనియాడెన్.

క॥ ఉప్పూరఁగాయ వడియం। బప్పడముం బారుఁ గూరలన్నము ఘృతమున్
బప్పం బాయసముం బా। లప్పాలున్ దధియుఁ దక్రమానననిరపేపుల్.

శా॥ ఓరన్బెట్టిన యప్పళాలు కడలందొప్పారు నేద్దొప్పలున్
దోరల్ వట్టిన చంద్రఖండములు దొంతుల్గన్న వెన్నప్పముల్

ధారల్గట్టిన పట్టెతేనె వఱదల్ దార్కొన్న క్షీరాన్నముల్
మేరల్పట్టిన గట్టులై రులివిసుమీ భోక్తృపంక్త్యుక్తముల్.

సీ. ఒకవ్రేలఁజవిచూపి యోరఁద్రోచిన బజ్జి యాఘ్రాణమునఁ జేర్చు నామ్రఫలము
[illegible]ద్ఘ్నసేతసద్దిర్పిన ద్రొప్పపైచప్పరింతల పనసతొనలు
చక్కెఁరఁ బొరలించి చాలించు రసదాళ్ళు కడగ్రసించియుంచిన కమ్మవడయు
మిఁదిమిఁగడమాత్రమే గ్రహించిన దధి యంటిపై విన కలవంటకములు
కొఱికివిడిచిన యూర్గాయకొంత నాల్క। నూపిపడపైచు జున్నులుమూతిమట్టి
మీటుపర్ణపుటీతక్రమే ఘటిల్లె। భోజనాంతానమత్కుక్షిభాజనములు.

క॥ చేతులకిడు నూతనకల। శీతల కేతక సుగంధిశీతలజలముల్
భూతలమున దొరుకుట యొ। ట్లీతల సింహాసనస్థహిత సేవనకున్.

క॥ పొంకముగ నతఁడు నృపమౌ। నాంకురకంకురితఘుమఘుమామోదహిమై
ణాంక మృగీమదపేషిత। కుంకుమ పంకంబు గాజుఁగోరల నొసఁగెన్.

క॥ ఆగుణమణి యొక్కనికిడు। బాగాలేచాలు బహుళపరిణయములకున్
బాగైన వలువలొకనివి। భోగింపఁగ సీమకేఁడ్లుపూఁడ్లకుఁజాలున్.

శా॥ గవ్యాపార కృపాకృపాణహత రక్షఃకుక్షిదోరంగ రం
గవ్యాపార పరాపరాశర నిరీక్షాహృష్టభాచక్ర చ
క్రవ్యాఘాతమురామురళ్యమిత రాగస్థాపనాదక్ష ద
క్షవ్యాళక్షతి తార్క్ష్యదేవనుత రక్షాదీక్ష దీక్షానిధీ.

క॥ కస్తూరిరాయకౌస్తుభ। వస్తూరీకృత శరీరవైభవభావ భ
వ్యస్తవనభవన నవనీ। తస్తేయవిధేయ సంతతస్మేరముఖా.

ఉత్సాహము॥ మిత్రజాంబవద్విదర్భమేదినీశ్వరాది స
త్పుత్రికాభుజాగృహీత భోగ్యనాగవల్లికా
చిత్రవర్ణతాళవృంత చేలఖండ చామర
ద్వ్యత్ర పంచషాఖ్యముఖ్య వీక్షణీయలక్షణా.

గద్య॥ ఇది శ్రీమద్రామభద్ర భజనముద్ర కవిపట్టభద్ర కాద్రవేయాధిప వరసన
గత సరససారస్వతలహరీ పరిపాక కాకమాని ప్రబోధబుధకవి సార్వభౌ
పౌత్ర రామలింగ భట్టపుత్ర కౌండిన్యగోత్ర భాగధేయమూర్తి నామ
ప్రణీతంబైన పాంచాలీపరిణయంబను మహాప్రబంధంబునందుఁ జతుర్థాశ్వా

పాంచాలీపరిణయము.

పంచమాశ్వాసము.

క॥ శ్రీరమణీమణిధారీ। ధారీధవసుత రథాంగతటభిన్నారీ
నారీశృంఖలపంగు శార్కరహిత గాంగలహరి శ్రీరంగహరీ.

వ॥ అవధరింపుము జనమేజయునకు వైశంపాయనుండిట్లనియె.

గీ॥ ఏగుఁబెండ్లినాఁడె హితబంధుసమ్మతిఁ। బెండ్లికూఁతు మొదటిపెండ్లికొడుకుఁ
గూర్తుమంచు ద్రుపద కుంభినీభర్త దంపతుల కేర్పరించెఁ బడకయిల్లు.

మ॥ తనయత్యంత నిశాంతశేఖరము చెంతం దండ్రి బాల్యంబునన్
దనకర్పించిన దర్పకప్రముఖ చిత్రస్తంభ విభ్రాజి భో
జనశాలాంగణ పాకమజ్జన మహాశయ్యా గృహాళీవ్యూహ మా
తన కృత్యేతన రాట్పురాతన మణీధామాంతరాళంబునన్.

మ॥ నెలరాటాకుమిటారి చిత్తరువు కన్నెల్ సన్నసున్నంపుఁ ది
న్నెలు జేజే దొరరాతిగోడ కడవన్నెల్ వోవఁ జెంగావి వ
న్నెలు పూఁగైదువు వన్నెరాయ పనిచిన్నెల్ గచ్చుమేల్మచ్చులన్
బెళకం జాలిన కేళిధామమటఁ జూపెన్ మామ జామాతకున్.

క॥ మంచి ముహూర్తంబిది నన। పాంచాలిం దోడి తెండు పతి కడకని మ
మ్మంచెన్ ద్రుపదక్షితిపతి। యంచుఁ బురోహితులు దేవికయ్యెడఁ దెలుపన్.

క॥ కొప్పువిరిదండ దవిలిన। దుప్పటి వలెవాటుతోడఁ దొయ్యలి కైదం
డొప్పఁ దమతోడ నూఁతపు। జొప్పలతో నప్పుడింతి సొంపుగ వెడలెన్.

। సుదతి యొడ్డాణమేదట్టి చుట్టుగాఁగ। రాలయుంగరముల చాలెత్రిమ్మగాఁగ
మంచియరగందపొడి మేనిమట్టిగాఁగ। జత్తజభుజాభుజికి జగజెట్టివోలె.
కట్టుకంబమునకుఁ గరివోలెదాదుల। బలిమి నరుగుదెంచి పడకయింటి
కడపదన్ని యవల నడుగింత యిడదాయె। నాతిమోనకు డాయ భీతిగాదె.

ఉ॥ పట్టుతలాడయున్ హాళఁదిపచ్చనునుం బఱపెంద్ర గోపపుం
బట్టుకురాడమున్ దొగరుబట్టియుఁ దెల్లనిచల్వయుం బనుల్
వెట్టినకట్టుతో బటువుబిళ్లలు దంతపుఁగోళ్ళ గ్రచ్చు క్రొం
బట్టెబుగన్న యానృపతి మంచముపై సతులుంచిరచ్చెలిన్.
అలకల్గాని భీతిత్రపాలలంతికవునుబట్టి సకియలటునిటు దివియన్
నిలుచుండఁ గూరుచుండం। గలకంఠికిఁ బట్టెనొక్కగడియ కడంకన్.

క. ఓరమొ మొంది చక్కఁగానుండుమన్న । నమ్రశిరసొందిచూడ్కి లోనానయంది
సరసఁగూర్చుండి బాగాలొసంగి రెండు । మడుపు లీరాదెభర్తతుందుడుకుదీఱ.

ఉ. వీడియమిచ్చినీవు నొకవీడెము గొమ్మని కాంతుఁడింత ప
య్యాడ గరుక్కనంగొటికి యాకథరంబున నందియిచ్చుచో
వీడకపంటనొక్కి పెదవిన్నునుఁ గెంపొదవింప కయ్యయో
వ్రీడకుఁ బాలువడ్డవెడవిల్తుఁడు శాంతుఁడటే తలోదరీ.

ఉ. నీచలమే ఫలించెఁగద నీవఁట నీరమణుండఁటమ్మ కొ
మ్మాచిరసౌఖ్యముల్ గనుఁడుమక్కువ నొక్కటిమీరు వేఱుమే
మే చెలిపోయివచ్చెదము మీకవుఁగిళ్ళ సుఖించువేళలన్
మాచెలువల్ గదాయనుచు మమ్ముఁదలంపుఁడు దంపతుల్ తుదిన్.

క. గారామునఁ బెరిగిన శృం । గారాంబుధిగాని గడుసుగాదొకనాఁడు
న్నేరుపులగానిఁబెట్టెపు । సూరాసుతచూడ సూన సుకుమారసుమీ.

క. కొమ్మలు లేరాబంగరు । బొమ్మసుమీ రాచయిండ్లఁబుట్టుదురా యీ
యమ్మబలెఁ గన్యకార । త్నమ్ములు మీపూర్వజన్మతపమెట్టిదియో.

క. మీభాగ్యంబున దొరికెన్ । సౌభాగ్యనిధానమైన జవ్వని పాంచా
లీభామభవజ్జనక । త్స్మ్యభరణఫలాప్తి కిదియెకారణముసుమీ.

ఉ. ఓయమృతాంశువంశనిధి యున్నసతుల్ వలెఁగా దొకింతయుం
జేయుటెఱుంగదూడిగము చెప్పినపనుల్ గొనుఁడింక నింతమం
కీయమనేర్చు నేరములకెగ్గుగఁజూడకుఁడంచుఁ జేతిలోఁ
జేయిడి యప్పగించి యలచెల్వలువెల్వడిరిల్లు బల్విడిన్.

ఉ. పట్టఁగనీదు చన్నుఁగవ పాణితలంబిడ నీదుకొప్పుపై
ముట్టఁగనీదుమేను పలుమోపఁగ నీదధరోష్ఠ మాకులం
జుట్టదు చూడ వాడదొకసుద్దియుగుండియగూడుపట్టి నాఁ
డెట్టుభరించినాఁడొ హృదయేశ్వరుఁ డవ్వలరాహళాహళిన్.

ఉ. పైఁటకులాగులాడి కటిపై ఘటియించిన చేవిదల్చులన్
బాటిలినీవికై పెనఁగి పైఁబడి చేతులతట్టివేఁతల
న్మీటుగ. నాటఁబట్టు బలిమింగనమిం దగదొట్టిజెట్టి పో
రాటములాయె నాయనకొయారి యెడాటములన్ హుటాహుటిన్.

క. అక్కలభాషిణిఁగొమ్మని । వక్కలుచేనిచ్చినపుడ వలపెఁడు వడిన్
వ్రక్కలుగఁగొట్టిబెట్టుగ । నక్కరునంపనుని డెంపమరవింపగదన్.

క. కన్నెకొనగోరఁజీరిచి। సున్నంబిడి మడిచియిచ్చుచుట్టుల వీడెం
బిన్నిదినంబులకన్నన్ । గొన్నిచవుల్ హెచ్చుచూపెఁ గువలయపతికిన్.

క. చక్కెరయొకపరి నొకతఱి । నుక్కెర యొకసారి తేనె యొకమాటమృతం
బక్కిరవాణి వాతెఱ। నొక్కినతఱిఁ జిక్కెఁబతికి నూత్నసి రుచుల్.

ఉ. సందొకయింతయీని బిగిసందిటఁగ్రుచ్చి ప్రవీణపాణిచే
నంది ముఖాముఖిన్ సఖిసుధాధరమున్ గబళించి పీల్చి తే
నెం దగఁగ్రోలి కెంపునిచి నిద్దపుగంటి రచించి చీ
ల్చెందుదినజ్ఞునజ్ఞుగను జేసి నిజేశుఁడవార్యవాంఛికన్.

ఉ. వాచవి చూచిచూచి సతివాతెఱ చన్గవపట్టిపట్టియున్
మాచతురత్వమింక వెడమాటగుఁగాక యనంగఁబోక కా
లోచితకార్యమెంచక నవోఢగదాయనఁగూడ కెంతయున్
వాచిన వానిరీతి రతి నాఁడు హళాహళిచేసె వాసిగన్.

చ. గళరవభేదముల్ గలిపి కౌఁగిటిపట్లు బిగించెనంగుటల్
దెలిపి సుసీత్కృతి ప్రకృతిదిద్ది కళీపెళులింత నేర్పి ని
స్తులనఖరద్విజక్షతము సొంపెసఁగించి యపారపున్ రతుల్
పలుమరు శిక్షచెప్పి పతి ప్రౌఢను జేసె నవోఢనంగనన్,

చ. అలయిక యింతలేక పతినంటి పెనంగెడుచోట జెట్టియై
వెళుకుదలిర్పఁగా నధరబింబము చించెడు బోటఁజిల్కయై
గళరవభేదముల్ దెలుపు గట్టితనంబునఁ బావురంబునై
కళలఁగలంపనేర్చెఁ గలకంఠిరతిప్రకృతి ప్రవీణయై.

ఉ. కమ్మనియూర్పుగాడ్పు చలక్రమకుచమ్ముల పూఁతయూతఁగా
నెమ్మెయి ఘర్మముల్ పొలుప నిద్దపుఁజెక్కులతేట నవ్వులం
సమ్మునజాఱిజాఱు వగసందెడు క్రొవ్విద క్రొవ్విరుల్ సహా
యమ్ముగ నేదదేర్పఁబతి హాయనియెన్ సతిసల్పఁగా రతిన్.

గీ. నటదురోజంబు నిటల సంఘటితకచము । పర్యటద్వల్లతాటంక పాటవంబు
కటితటీస్రమటత్కాంచికాకలాప । ముపరిరతమిచ్చెఁగా సౌఖ్యమపరిమితము

ఉ. చొక్కెప్రసూనశయ్య రతిసోలియుఁ జాలుఁజుమీయనంగఁబోఁ
డిక్కములాక్షి నిట్టిరమియించెదనంచుఁ దలంచునాథుఁడా
జక్కవగుబ్బలాడి యరజాఱిన కొప్పువిసాళిచూపులుం
జక్కెరమోవితోఁ గళలు చల్లెడు మోమెటువంటిదో గదా.

సీ. కసరుచో బలిమి కాటనిఁబోవు మోవితో గురుకచాకచి నొగుల్ కురులతోడ
కబళించి విడిచిన గళ్లపాలికతోడఁ బెనఁకువవసివాడు తనువుతోడ
చుంబనక్రియమీఁదు చూచుముంగరతోడఁ జేపట్లమీఁజేతి చీరతోడ
రమ్యముష్టాముష్టి రాలు గాజులతోడఁ బైకొన్నరతితొట్రుపాటుతోడ
నింతకటిమోపి కడమకో కెడమచంకఁ । బెట్టి ధమ్మిల్ల మొకచేతఁ బట్టి [illegible]
కేలఁ గీలించిన పసిండిగిండితోడ । విభునితోఁగూడి పడకయిల్ వెడలె [illegible]

క. వెడలి సతిరతిఁ బెనఁగిన । బడలిక నిట్టూర్పు తొట్రుపాటును జనుగో
రడి మోవి కాటు చిమచిమ । జడిచెమట నటింపఁ జూచె సౌహాసగతుల్.

ఉ. బాణభుజారి భూనటదపారకృపారహితాజి ఖిన్నతన్
ద్రాణ యొకింతలేక నడతక్కువతోఁ జనుమోఁతతో గళ
ద్వేణిభరంబుతో నపుడు వెన్నెలబైటికి వచ్చినన్ జగ
త్ప్రాణము కూర్మికోడలికిఁ బ్రాణము దెచ్చె గతిప్రవీణమై.

ఉ. కూర్చిన మైకదంబములు గొన్ని గరంచితిఁ గాని క్రమ్మఱన్
గూర్చఁగ నేరనైతి ననుఁగూడిన గాడ్పు గరంగి వీఁగురా
కూర్చిన డెందమున్ దిరుగఁ గూర్చఁగదా రతికన్న చింతనో
యేర్చిన మిన్నవంటి తరలేక్షణమై చెమటల్ నశించుటల్.

క. ఈపగిదిఁ గడమనల్గురు । ద్రౌపదితోఁ గ్రీడఁగనుచుఁ దమసంకేత
వ్యాపారనైపుణక్రమ । మాపాదవశించి రొక్కయేఁడ వీవ్వటన్.

గీ. తరికి వానలు గురిసె భూతలము పండెఁ । బరచమూజారచోరాగ్ని భయము [illegible]
ధర్మమెంతయు నాల్గుపాదముల నడిచె । ధర్మరాణ్ముఖ్యులవ్వేటఁ దనరు [illegible]

శా. ఈతీరంతయుఁ జారులెంతయుఁ గరంబేపారఁగాఁ జెప్పినన్
జేతోమోదము దక్కి యక్కురుకులశ్రేష్ఠుండు దుర్యోధనుం
డై తేనేమి పృథాతనూభవ వివాహాదుల్ విన న్వచ్చునా
జ్ఞాతిశ్చేవనలేనకిమ్మనుచుఁ జిన్నం బోయి యున్నంతటన్.

సీ. కౌంతేయుల జయించు టెంతని యనెఁ గర్ణుఁ డనుచితంబని యాడె నాఁటి [illegible]
డిదియేటిమాటనియెను దుస్ససేనుండు పట్టితెత్తమటంచుఁ బలికె [illegible]
యర్ధరాజ్యమొసంగుఁడనియెను విదురుండు కార్యమూననియె గంగాతనూజు
డర్జును గెల్వరాదనియె ద్రోణాచార్యుఁడుభయు నెయ్యుఁగుదురనియె [illegible]
ద్రుపదుఁ బరిమార్తమనియెను ద్రోణసుతుఁడు
సౌమ్యుదినఁ బ్రాప్తులనఁ జూచ్చె సోమదత్తుఁ

డవును విదురునిఁబంపి పాండవులనిటకు
సరగఁ బిలిపింపుఁడనిపల్కె సంజయుండు.

క. దుర్యోధనుఁడపుడిట్లను । దుర్యోచనలింతయేల దుష్టాత్మకులన్
గార్యముగాదిటఁజేర్చుట।పర్యాదుల్ సాదులెట్లు మఱిదాయాదుల్.

క. దాయోబోయోయనఁగా । మాయోపాయోద్ధతులు కుమార్గులు హితమే
ధ్యాయుక్తులబలెనుందురు। దాయాదులువేళవచ్చుదాఁక సహిష్ణుల్.

క. కుడిచినయింటికిరెండె । ప్పుడు దలఁతురనంగవలదు భూతలమెఱుఁగున్
గుడినుండిదె గుడితాఁ ఱ్రెళ్ళ । కుక్కుడుగాఁగోయుట సగోత్రగుణములునుష్మ.

క. ఏ యెడమదినెరపరికం । బై యుండినఁ గార్యమొప్పదమరించుటకున్
డాయుచు రోయుచుఁజేసిన । నాయంబగుసఖ్యభోజనంబులు ధాత్రిన్.

క. దాయాదులు మాయాసము । దాయాదులువచనమధురతామిష సకలా
దాయాదులు కలహామం । దాయాదులుధరణియెఱుఁగదా యాదుడుకుల్.

గీ. అయిననేమాయె నేమాయనైననేమి । యంతలేదంద్రుడు గాకొక్కచెంతసంచు
విదురుఁదోడ్తెంచురమ్మన్నవేగనతఁడు। ద్రుపదపురిఁజేరిపాండుపుత్రులనుగాంచి.

మ. ధృతరాష్ట్రుండు సుయోధనుండు మిముఁదోడ్తెమ్మంచు మమ్మంపిరే
గతిఁ బాంచాలునియింటబాములఁ బడన్ గర్తవ్యమానేఁడు మీ
పితృరాజ్యంబు సగంబుగొమ్మని సమర్పించంగ నూహించిరే
రతివేగంబున రండటంచు విదురుండాడన్ మహోత్సాహులై.

ఉ. పెట్టెలుపెట్టుఁడి క్కరటిబృందముమీఁదను బట్టుటెక్కెముల్
గట్టుఁడు యోధయూధములఁకున్ జగముస్తెయిదేర్పరింపుఁ డా
రట్టతురంగ ఘట్టములరాజులకెల్లను బల్లకట్టుఁ డి
ప్పట్టణమందెరాణువకు బత్తెమువేయుఁ డటంచుఁబల్కుచున్.

ఉ. పైనములైరి పాండునరపాలతనూజులు యజ్ఞసేన భూ
జానియనుజ్ఞ నశ్వములుసాఁగె రథప్రకరంబు వెళ్ళె మ
స్తేనుఁగుతండముల్ గదలె నేగెభటచ్ఛట బోనపుట్టికల్
పైనపుఁజీరపెట్టియలుమంకెనగిత్తలుగాంచె నెన్నడల్.

గీ. పడుచునంపుమన్న పలుకుచేఁ జెవిగ్రాఁగె। గుండెపగిలె దిగులునిండెమిగులఁ
గలఁగెడెందమేఱుగాఁబాఱె కన్నీరు । కన్నతల్లినెనరుగాననయ్యె.

గీ. ఇల్లటంపుమాటకేపాటివాఁడైన । లేఁతరాచబిడ్డలేకపోయె
రాజయోస్వయంవరంబేల చాటించె। వెలఁదిపెండ్లికేమివేగిరంబు.

ఉ. ఎక్కడఁబుట్టె నెక్కలికి యెవ్వరు చన్నిడి రెత్తి పెంచఁగా
నెక్కడ మక్కువం బెరిఁగె నెవ్వరిపాల్ తుదిచేరెఁ జెంతగా
దక్కటదూరదేశమున కంపకమాయని కన్నతండ్రి తా
న్రుక్కెఁదలంచినం గడుపుచుమ్మలుచుట్టెడి నేమి సేయుదున్.

శా. ఆఁడుంగాన్పును గంటకన్న సతి గొడ్రాలౌటయే మేలు నూ
ఱేఁడుల్పెంచినఁ గూఁతురేమి సతమా యీ వియ్యముల్ కోడలిన్
గాఁడంబల్కినఁ దాఁళిగావలసెఁగా కాఁగాని తిట్లాడికల్
నేఁడీ తండ్రియుఁ దల్లి వంగడముగానీ పంచుకోనా యెఁగా.

సీ. పాంచాలి పాంచాలి పరిణయేచ్ఛలనున్న లంచానఁ దలఁగడిగించ నెవ్వ
రెవ్వారఁ గొన్నచో నింటియక్కల నొక్క కొలికికిఁ దేఁదాళుకొనెదు వారు
తెల్లవాఱకమున్నె పల్లెరంబిడి ముఖప్రాళనాదరసూక్తి సలుప నెవ్వ
రెవ్వరు పాలిమ్మలిపవ్వళించిన లేపి కన్నులు దుడిచి యాఁకటికి నరయ
రచ్చ సేయంగవచ్చునో యిచ్చవచ్చు! నుత్సవముఁ జూడఁగూడునో యొకరికొకటి
యొసఁగఁబోసఁగునో మినుకరాదో పరులకుఁ బుట్టినిల్వాలె నత్తయిల్లెట్టులగును.

ఉ. కాంతులు ధర్మరాణ్ముఖులుగా బలుగామిడిగాని యత్తగా
కుంతియు నాఁటినాఁటికిదిగో పిలిపించెదనంటినా యహో
యింతలనంతలం బరులయిండ్లుల కన్యలధన్యలన్ జన
న్యంతిక సంచరంతికల నమ్మలఁ జూచి భరింపశక్యమే.

వ. అని వితర్కించి యక్కించి దవలగ్ననవలోకించి మిగుల వగలఁదగులుట గ
దిగులుపడవలదని వలుదక్రొవ్వెదదువ్వి యవ్వికచనయనచకచకలు చేర్చు చేర్చు
క్కఁ జక్కంజెక్కి చెక్కిటి కన్నిటిచాలింతికొనగోరఁ బాఱమీటి మీఁ
గాదని తొంటిదిగెంటించి తాఁ బెట్టిన గట్టి ముక్కరపట్టికిం బెట్టి కట్టాణి వ
యంపుఁ గుత్తికంటు చేనంటిచూచి చూచుకంబుల పోఁటునం బాటిల్లు సా
పంక నిచయాంక కుచయాయి శిథిలాంబరంబు సవరగా సవరించి
నివిరి యరవిరిచఁదంపుటుదిరి యందంపు సంపంగి విరితండంపుదండ
లాకపూఁటనె వదలయ్యెనని త్రిప్పి త్రిప్పి యరసి కరశాఖాంగుళీయక
ములం బోఁడిమి చేసి పాణితలరేఖ లీక్షించి కన్నుల నొత్తుకొని
పొక్కిలి ముద్దుగొని మిక్కిలి సద్దుగనిన సిద్దంపు మొలనూలి చిఱు
చిక్కుదీర్చి చెంగావి చేలసెరుక మీఁగాళ్లం గూర్చి పట్టిమట్టియలు
నార్చు కోరికలత్తుక చిత్తంబు వెల్లగింపఁ దనూవల్లి కౌఁగిటనల్లియల్లిబిల్లి

యీమతల్లికిఁ దల్లియిట్లనియె.

మ. ఎదవోఁ జూచెదవో సుదంతికిఁబోలంతీక్షాంతి యొప్పించుఁ జే
ష్టదువే నీచదువేలయెంచవు చవుల్ పుట్టింప నీపుట్టిని
ల్లిదెరేఁపే పిలిపించెదం జెదరనీకేలమ్మ మేమున్న యీ
పదివేలేండ్లకు నేమిటంగడమరోపర్వేందు బింబాననా.

శా. నీపైంత్రీడయె తండ్రికన్నకటులన్ నీమీఁదిదేదృష్టినా
కాపంచానుబు నీవెనుమ్ము గొలువంకల్ పెంపుడుం జిల్కలున్
నీపల్కుల్ ప్రకటింపఁగా మఱపు గందే మాదృశుల్ రేపె యీ
దీపావళ్యభిధోత్సవంబునకె తోడ్తేఁబంచెదం దొయ్యలీ.

ఉ. చిత్తమెఱింగి భర్తలకు సేవలుసేయుట ధర్మమమ్మ లో
కోత్తర యత్తగారి కెదురుత్తరమెత్తకుమమ్మ యమ్మరో
యెత్తకు వంచినట్టి తలయియ్యమ తొయ్యలులందు నంతయ
త్యుత్తమరాలు మేలనఁగనుండుట భూషణమమ్మ కోమలీ.

క. కలవారిపడుచుననుచున్ । దెలిపెదు నూనడకచేత దీనులఁజతుల్
వులు గొంచెమిడినఁ బదివేల్ । ఫలియించె నటంచుగానిపదరెదుసుమ్మీ.

క. వింటేయనితనయన్ వా । ల్గంటింబంపుటకుఁదల్లి కడువెలవెలనై
యుంటకు డగ్గుత్తికతోఁ । గంటందడిపెట్టిరింటఁగల కలకంఠుల్.

ఉ. సోదరిమాఱు నీకలతలోదరినీదరిదాపె యీపెకున్
జూదరిగాదు సాదు ననుఁజూచినయట్లనె చూడుపోడ యీ
దాదికొమార్తె యీయమ నదల్పకుమీయని యాడిగానకున్
హైదలిపిండునిచ్చె నటఁబంపుటకున్ జనయిత్రిపుత్రికిన్.

క. ఆవేళఁబురము పాండుమ । హీవల్లభుసుతులు వెడలిరేవురు శంఖా
రావములునిగుడ రింఖా । ద్యావల్గద్వాహమోహనారోహణులై.

గీ. అరుగుదెంచిన వృత్తాంత మాంబికేయుఁ । డెఱిఁగిదుశ్శాసనాదుల నెదురుపంప
వాహనవ్యూహ సకలసన్నాహమహిమఁ । గరిపురికివచ్చి రకుంఠితకన్నసుతులు.

సీ. హీనవృత్తికిఁజిత్తమింత యొగ్గఁడుగాని సత్యసంధత హరిశ్చంద్రుఁడితఁడు
హాలాహరణహేల నావహిల్లఁడుగాని బాహాపటిమ బలభద్రుఁడితఁడు
మత్తారిహతికి సామగ్రిగోరఁడుగాని వింటినేర్పునకు ముక్కంటియితఁడు
బడబోదరంబునఁబడి వెళ్లఁడనికాని వాజినెక్కుటకు రేవంతుఁడితఁడు
పాలుగ్రుచ్చిలుటకుఁ జాలుపడఁడుగాని। ధేనుసంరక్షణకువాసుదేవుఁడితఁడు

బళిరయని వీథిఁజనుదెంచు పాండవేయ । పంచకముఁగాంచి రప్పుడప్పౌరులెల్ల.

శా. పాంచాలీచలదృక్పరాభవ భయభ్రాంతిన్ నిలన్ లేక మి
న్నంచున్ పాఁకెడు చేఁపఁ జూపలతనేయంబాడియేయున్నదుం
డంచుం దక్కఁగ బేడసన్ గవిసెనా నప్పార్థుపైఁ బార భా
మాంచచ్చంచలలోచనాంచల నికాయంబంత వ్రాలెన్ వడిన్.

క. అందఱిపైఁ జేతెడు పాడ । వందిన తుందిలునమందయాను సభస్వ
న్నందన మణిఁగనియందఱి। కిందగుటఁగికాక్షికన్న గిరిపురివారల్.

క. ఢక్కనివాఁడఁట తెజీ । నెక్కుటకున్ సవతులేదటే కామినియున్
జొక్కనిదొక్కతె లేదఁట। యక్కరొకనుఁగొంద మాదయాకులునకులున్.

క. మదిరాక్షికి నేగురుమగ । లదిరా మదిరాగమీపెకని వదరెదవే
పదుగురు పదియేగురుగా। రిది యొకయాశ్చర్యచర్యయే కామినికిన్.

మ. మెలఁతాకోవెలకుంట నాథుమొకకొమ్మ దిద్దనీప్రొద్దు వ
త్రిలెఁగా రెండవకొమ్ము దిద్దుటకుఁ బ్రొద్దే చాలదొక్కంతవా
డల పిల్లల్ నగికొంచుఁజప్పటలు గొట్టంగట్టుకొంగూడఁగాఁ
దలవీడం బరువెత్త నిత్తెఱవ వింతల్ చూడరాలేవుగా.

చ. పసపులుపూయనిమ్ము తెలిపావడపై నునుఁగావిగట్ట ని
మ్మసమ కటీతటీ వటి సమంచితమేఖలయుంచనిమ్ము నె
న్నొసట లసన్మణీఘృణిపినూత్నలలంతిక వెట్టనిమ్ము వె
క్కసపుఁ బిసాళులిమ్మెఱుఁగుఁగమ్మలు చాలవె ముద్దుగుమ్మకున్.

సీ. గౌరాంగికాచంద్రకావిచామనచాయ చామకేచక్కన చపలనయన
గొప్పపెకాగట్టి కురుమట్టపుమిటారి కేకాకకీల్జడ కిసలయోష్ఠి
యలఁతిచన్నులదానికా హారవల్లరు లున్నత స్తనికెపోసన్నుతాంగి
బక్కమెకాలేఁత పాటీరపుంబూఁతలావైన లలనకెలసదపాంగ
వారికొకపక్షమునఁ గఱివన్నెకోక । కొప్పుగుండులపేరుబాగొప్పరవికె
చెప్పఁజొప్పగునంచుఁగ్రొన్నేసిడాసి। సకులు నకులాదులనుజూడ సాగిరచట.

క. చనుదెంచియాంబికేయున। కును గాంధారికిని మ్రొక్కి కుంజరపురిలో
ధనధాన్యవస్తునిస్తుల । ఘనతవసించిరి కుమారకంఠీరవులై.

. తనతనయవర్గమున కన్నను ననువుగఁ బాండునందన గ్రామణులన్
ఘనఘృణులన్ దినమణులన్ । ధనమణులన్ బెద్దతండ్రి దనిపెన్ మనిపెన్.

హస్తిపురములోననై దేఁడులున్నంత। నంతకాత్మజునకు నాంబికేయుఁ

డర్థరాజ్యమిచ్చి యభిషిక్తుఁగావించె। సకలబంధుసంఘసమ్మతముగ.

క. అభిషిక్తుఁజేసి యిభపుర। విభుఁడింద్రప్రస్థమనెడునీడిచ్చినఁ బాం
డుభవుండు భీమసేన। ప్రభృతులతో భూమియేలెఁ బ్రాభవలీలన్.

సీ. గంటెడునేలైనఁ బంటకబ్బనిచేను పింపిళ్ళగూయనిగుంపుపైరు
సేనపాతరకొల్చు లేనిహాళికమాళి బానెడుపాలీని పాఁడియావు
పాడిచితేనెక్కుడఁ బ్రొద్దాయెనని పెద్ద జేజేయిడని ద్విజరాజరాజి
వింతకు బేరుఁడై విజ్జువీఁగనిబేరి పుట్టుభోగులుగాని భూభుజులును
బన్నిదమునకుఁగాన మెప్పట్టునందు। ధరణితరుణి శిరోమణి దారకరణి
తరణిశరణిభవద్ధామ ధర్మరాట్ప్రసన్నభుజపీఠిఁగాపురంబున్నకతన.

ఉ. తమ్ముఁడు దోర్బలాఢ్యుఁడఁట తమ్మునితమ్ముఁడు గార్ముకంబుచే
నిమ్మహివార్తకెక్కెనఁట యిద్దఱు తక్కినతమ్ములాజిలో
దుమ్ములురేఁచుశూరులఁట దుర్మదవైరుల ధర్మకర్మరుం
డమ్మరొ ధర్మరాజుఁ గొనియాడఁగఁ జెల్లదెయెల్ల దేశముల్.

క. ఆపదలుగదలు రాజ్యము। చేపడు జయమబ్బుసిరులుచేరున్ బహుక
న్యాపాణిగ్రహమలవడు। నీపాంచాలీపరిణయమించుకవిన్నన్.

క. అని వైశంపాయనముని। వినిపించినవిని వినీతవిమలాత్మకుఁడా
జనమేజయ జగతీవిభుఁ। డనురాగసుధాబ్ధి నోలలాడుచునుండెన్.

మ. భ్రుకుటీమాత్రకుటీ విలంఘునగశద్భూదేవతాదీనతా
ముకుటీరాజతటీ పటిష్ఠరుచినిర్ముక్తాపరాశాతనూ
ప్రకటీభూత కటీరహాటక పటీపర్యంక హస్తాంబుజా
సుకటీరత్నఘటీ కుచామణితటిత్పుణ్ణాలయప్రాంగణా.

క. శతకరపుష్కరిణీవిక। సితసరసీరుహమరందసేవాహావా
గతచరితదురితవిరహిత। హితమారుత శీతసురభి మృదుపర్యంకా.

మాలిని. దితిసుతనుతకోటీ దేవపూజార్హపేటీ। కృతనటనవధూటీ కీర్తితాగా[...]
శతమఖముఖజూటీ సంచరత్పాదధాటీ। హతనతదురితాటీకాతి కార్పణ్య[...]

గద్య. ఇది శ్రీమద్రామభద్ర భజనముద్ర కవిపట్టభద్ర కాద్రవేయాధిప వరస[...]
సరససారస్వతలహరీపరిపాక కాకమాని ప్రబోధబుధకవి సార్వభౌమస[...]
లింగభట్టపుత్ర కౌండిన్యగోత్ర భాగధేయమూర్తినామధేయప్రణీతంబైన పా[...]
పరిణయంబను మహా ప్రబంధంబునందు సర్వంబును బంచమాశ్వాస[...]

[illegible] పరిగ్రహణసంఖ్య
[illegible] .... [illegible] ....
విభాగ సంఖ్య .... [illegible] ....